నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక

**మంచిమాట**

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 90 గురువారం, డిసెంబర్ 25, 2025 , పేజీలు - 12 వెల : 2/-

# నూతన సంవత్సరంలో గ్రామాలకు సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు

**హైదరాబాద్ :** నూతన సంవత్సరంలో పల్లెలకు ప్రత్యేక అభివ ృద్ధి నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివ ృద్ధి నిధులు(స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్) కేటాయిస్తామని ప్రకటించారు.శాసన సభ్యులు, ఎంపీలు, మంత్రులతో సంబంధం లేకుండా ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను సన్మానించారు. ఈ సందరరేగా ఆయన ప్రసంగించారు. ఎన్నికల సందరరేగా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచిలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామాల్లో దీరకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివ ృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు



పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తామని వెల్లడి ంచారు. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివ ృద్ధి చేస్తామన్న సీఎం నూతనంగా ఎన్నికైన సర్పంచిలు గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలని పిలుపునిచ్చారు.దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారన్న ఆయన, గ్రామాలు అభివ ృద్ధి చెందినప్పుడే దేశం అభివ ృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుందని వివరించారు. కొడంగల్‌ను ఆదర్శ నియోజక వర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందించారు. ఇక్కడి సమస్యల పరిష్కారానికి తన సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచానన్నారు. 'ఎన్నికలు ముగిశాయి, ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. తెలంగాణ రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదు"అని సీఎం అన్నారు.

# భారత తయారీ రంగాన్ని పూర్తిగా నిరుత్సాహపరిచింది బీజేపీనే




**న్యూ ఢిల్లీ :** భారత్‌లో తయారీ రంగాన్ని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా నిరుత్సాహపరిచిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇటీవల జర్మనీలోని బీఎండబ్ల్యూ ఫ్యాక్టరీ సందర్శనలో భాగంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రపంచవ్యాప్తంగా మొబిలిటీ రంగంలో జరుగుతున్న మార్పులు, భారత్‌లో ఉద్యోగాల సృష్టి కోసం అవసరమైన కొత్త వృద్ధి నమూనా గురించి మాట్లాడారు. త్షాజాగా ఈ వీడియోను కాంగ్రెస్ పార్టీ తన ఎక్స్? ఖాతాలో పోస్ట్ చేసింది.'ఇంధన ఇంజిన్‌ల నుంచి ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు ప్రపంచం వేగంగా మారుతోందని తెలిపారు. ఈ మార్పు ఆటోమొబైల్ పరిశ్రమను పూర్తిగా మలుపుతిప్పుతోంది. ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో చైనా పురోగతి సాధించింది. వేరే రకమైన మొబిలిటీని స్వీకరించడం వల్లే చైనాకు అది సాధ్యమైంది. భారత్? వంటి దేశాలు ఇంకా పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను నిర్మించాల్సి ఉంది. అయినప్పటికీ కొత్త దారిలో ముందుకు వెళ్లే అవకాశం కూడా ఉంది' అని రాహుల్ గాంధీ తెలిపారుకొద్ది మంది కార్పొరేట్ల చేతుల్లోనే ఆర్థిక శక్తి : రాహుల్ గాంధీభారత్ వంటి దేశాల్లో భారీ స్థాయిలో ఉద్యోగాలు సృష్టించాలంటే తయారీ రంగమే ఒక్కటైన మార్గమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. అయితే బీజేపీ విధానాల వల్ల తయారీ రంగం వెనక్కి వెళ్లిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శక్తిని కొద్ది మంది పెద్ద కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకరిస్తోంది. అంబానీ, అదానీ వంటి కొద్ది మంది చేతుల్లో శక్తిని కేంద్రీకరిస్తే వారు తయారీపై దృష్టి పెట్టరు. కేవలం ట్రేడింగ్ కంపెనీలు, చైనా ఉత్పత్తులను భారత్‌లో అమ్మడంపైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. భారత్‌లో వినియోగిస్తున్న చాలా వస్తువులు చైనాలో తయారైనవేనని. మనకు తయారీ సామర్థ్యం ఉంది. జనాభా ఉంది. ఖర్చు నిర్మాణం ఉంది. అయినా మనం తయారీ చేయడం లేదు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# బాహుబలి రాకెట్

## ప్రయోగం సక్సెస్ మోదీ రియాక్షన్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 24:** శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు.ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావవంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళు తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.ఇస్రో బృందానికి అభినందనలు: సీఎం చంద్రబాబుశ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశించిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్



నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉప్రగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.న్యూఢిల్లీ, డిసెంబర్ 24: శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది.

# తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడు తోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉషో?గ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉషో?గ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉషో?గ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయ్. చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటలవరకు కూడా చలి తగ్గటం లేదు.

# రూ.3 వేల కోట్లు పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే ఇస్తోంది

**హైదరాబాద్ :** పంచాయతీ ఎన్నికలను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం వల్లే తెలంగాణ గ్రామాలకు రావాల్సిన నిధులు పూర్తిగా ఆగిపోయాయని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధి నిలిచిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆయన మండిపడ్డారుగ్రామ పంచాయతీలకు



అందాల్సిన నిధుల్లో సుమారు రూ.3 వేల కోట్లు పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం గ్రామాలకు తగిన నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. "కేంద్రం వేల కోట్ల రూపాయలు ఇస్తుంటే, రాష్ట్రం ఇచ్చింది గాడిదగుడ్డు మాత్రమే" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.పంచాయతీ ఎన్నికలు జరగకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన అనేక అభివ ృద్ధి నిధులు నిలిచిపోయాయని, దీని వల్ల గ్రామాల్లో మౌలిక వసతులు, అభివ ృద్ధి పనులు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. గ్రామ పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు.రాజకీయ పరిణామాలపై కూడా రాంచందర్‌రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను కలిపే ప్రయత్నాల్లో ఎంఐఎం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన ఆరోపించారు. భవిష్యత్‌లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలు మూడు కలిసి ఎన్నికలకు వెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. ప్రజలను మభ్యపెట్టేందుకే ఈ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.అదే సమయంలో ఫిరాయింపుల చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ బహిరంగంగానే ఉల్లంఘించిందని రాంచందర్‌రావు ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను కాంగ్రెస్ తుంగలో తొక్కుతోందని, రాజ్యాంగాన్ని గౌరవించకుండా వ్యవహరిస్తోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గ్రామాల అభివ ృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, పంచాయతీ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# నిధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**ఖమ్మం :** రాష్ట్ర అభివ ృద్ధిని కాంక్షించి అధికారులకు పూర్తి స్వేఛను ఇచ్చామని, అయితే ఆ స్వేఛను దుర్వినియోగం చేస్తూ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం, నిజమైన లబ్ధిదారులకు అందేలా




చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దీని కోసం '2047 విజన్ డాక్యుమెంట్' సిద్ధం చేసినట్లు భట్టి తెలిపారు. సమాజంలో మనుషులే గొప్ప సంపద అని, వారిని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడం ద్వారానే రాష్ట్రం అభివ ృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకోసం విద్యారంగంపై ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని, విద్యార్థులకు డైట్ మరియు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచామని వివరించారు. నాణ్యమైన ఆహారం, మెరుగైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలు, వసతి గ ృహాల్లో అన్ని రకాల వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా కలెక్టర్ మొదలుకొని కింది స్థాయి అధికారుల వరకు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.పభుత్వ లేదా ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే, అందుకు సంబంధిత అధికారులనే బాధ్యులను చేస్తామని హెచ్చరించారు.

# తిప్పలు పెడితే రాసుకోండి మిత్తీతో సహా తీర్చేద్దాం

**మెదక్, డిసెంబర్ 24:** సర్పంచ్ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తూ... బతుకమ్మ చీరలు ఇచ్చిన వారు ఆ చీరలు కట్టుకొని వచ్చి ఓట్లు వేయాలని కోరినట్లు మాజీ మంత్రి హరీష్ అన్నారు. బుధవారం నాడు.. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులను హరీష్ రావు సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. గుండాయిజం చేసి పైసలు, సారా పంచి పోలీసులను పెట్టి కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించుకున్నారని ఆరోపించారు. ఈ ఎన్నిల్లో 4 వేలు మంది బీఆర్‌ఎస్ సర్పంచులు గెలుపొందారని తెలిపారు. బిడ్డా రేవంత్ రెడ్డి.. బీఆర్‌ఎస్ పార్టీ ఒక ఉద్యమ పార్టీ అని.. ఆ పార్టీ గుండెలో నుంచి 4 వేల మంది సర్పంచులు మొలకెత్తారన్నారు.ఇప్పుడు ఎంపీటీసీ, జెడ్పీటీసి ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని వ్యాఖ్యలు చేశారు. రెండు సంవత్సరాలైతే చాలు కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్.. చెత్తను తీసేందుకు ట్రాక్టర్ పెట్టారని.. వీధి వీధినా లైట్లు పెట్టారని తెలిపారు. రెండు సంవత్సరాల తర్వాత గులాబీ జెండా ఎగురుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ ఆడితే ప్రజలకు ఏం వస్తుందని.. తెలంగాణ ప్రజలు త్వరలో రేవంత్‌ను ఫుట్‌బాల్ ఆడుతారంటూ వ్యాఖ్యలు చేశారు. ఫుట్బాల్ మీదున్న ప్రేమ రైతుల మీద లేదన్నారు. యూరియా కావాలంటే యాప్‌లు పెట్టారని..యాప్ ఎందుకు పంట పండించడానికా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు త్వరలో గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల నిర్మాణంపై వెనక్కి తగ్గేదే లేదు

**అమరావతి** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణంపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న రాజకీయ దుమారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గట్టి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో వైద్య విద్యను బలోపేతం చేసే విషయంలో, కొత్త కాలేజీల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అడుగు వెనక్కి వేయబోదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా పీపీపీ విధానంపై ప్రతిపక్షాలు చేస్తున్న




విమర్శలను కొట్టిపారేస్తూ, ప్రజలకు మేలు చేసే ఏ నిర్ణయమైనా ధైర్యంగా తీసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు.అమరావతిలో జరిగిన తాజా సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల టెండర్ల ప్రక్రియలో జాప్యం జరగకుండా వేగంగా ముందుకు వెళ్లాలని సూచించారు. టెండర్లలో పాల్గొనే సంస్థలతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ముఖ్యంగా ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణానికి సంబంధించి ముందుకొచ్చిన సంస్థతో వెంటనే ఒప్పందాన్ని ఖరారు చేయాలని, పనులు త్వరగా మొదలయ్యేలా చూడాలని ఆదేశించారు.పీపీపీ మోడల్ గురించి వివరిస్తూ.. దేశవ్యాప్తంగా ఈ విధానం ఎంతో విజయవంతంగా కొనసాగుతోందని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రైవేట్ భాగస్వామ్యం ఉండటం వల్ల అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, తద్వారా సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు కూడా నాణ్యమైన వైద్య విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.మొత్తానికి, మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం తన పంథాను మార్చుకోబోదని ముఖ్యమంత్రి వ్యాఖ్యల ద్వారా స్పష్టమైంది. అభివ ృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసక్తే లేదని, ఆలస్యం చేయకుండా పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను గట్టిగా కోరారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర?యంతో రాష్ట్రంలో వైద్య రంగం మరింత విస్తరించడమే కాకుండా, రాబోయే రోజుల్లో కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు వేగవంతం కానుంది.

# డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దుకు నిరాకరించిన హైకోర్టు




**హైదరాబాద్, డిసెంబర్ 24:** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక ప్రక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ వార్నింగ్



**కరీంనగర్, డిసెంబర్ 24:**
గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# మేడారంలో నూతన గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు గోవిందరాజు



**ములుగు :** ములుగు జిల్లాలోని మేడారంలో నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు పునఃప్ర తిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకు ఒడా పటిష్టంగా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతో పాటు హాజరై పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివాసీ సంప్రదా యాలకు అనుగుణంగా : మేడారం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల పునఃప్రతిష్ఠాపన జరిగింది. ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా ఈ కార్యక్ర మాన్ని చేశారు. రహస్యంగా పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. దీంతో ఇవాళ మేడారంలో భక్తులకు వన దేవతల దర్శనా లు నిలిపివేశారు. దర్శనాలకు వచ్చే భక్తులు ఒకరోజు వాయిదా వేసుకోవాలని ఈవో విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. మేడారంలో నూతన గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజు "ఆదివాసీ జీవన విధానం, సమ్మక్క-సారలమ్మ చరిత్ర. మా అస్థిత్వాలు ఇవన్నీ కూడా శిలలపై చెక్కడం జరిగింది. దీని వల్ల భవిష్యత్తులో మా అస్థిత్వాన్ని ఎవరు ఆక్రమణ చేయకుండా ఇవన్నీ ఉన్నాయి. ఈ అభివృద్ధి పనులను సీఎం రేవంత్? రెడ్డి గారు ఒక యజ్ఞంలా చేస్తున్నారు. కొంతమందికి ఇవన్నీ నచ్చక మా దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. అది తప్పు. ప్రకృతి ఎంత బలంగా ఉంటుందో మా దేవుళ్ల ఆశీర్వా దాలు అలాంటివి" -సీతక్క, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రివే ుడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి సరికొత్త రూపుతో వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉపక్రమించింది. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి దాదాపు కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా ఉంది. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించింది. ఎన్నడూ లేనివిధంగా భారీగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. వనదేవతల గద్దెల విస్తరణ ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ పనులకే రూ.101 కోట్ల నిధులను ఖర్చు చేస్తోంది. పునర్నిర్మాణంలో ప్రత్యేకతలెన్నో : ఆలయంలో గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా పూర్తిగా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఆకర్షణీయంగా ఉండనుంది. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలను ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున భారీ ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్క-సారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేలా సౌకర్యంగా ఉండేలా ఈ ఏర్పాటు చేస్తున్నారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో పనులను చేస్తున్నారు. ఆలయం ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే విధంగా 59 బొమ్మలు చెక్కారు. వన దేవత సమ్మక్కది రాయి బందానీ 5వ గొట్టు వంశం. వీరి ఇంటి దైవమైన ఒక కొమ్ము ఉండే దుప్పి రెండువైపులా అడవి దున్న కొమ్ములు, నెమలి ఈకలను స్వాగత తోరణానికి అగ్రభాగాన చెక్కారు. మిగతా శిలలపై 3, 4, 5, 6, 7, గొట్టుల వంశీయుల చరిత్ర, వారు పూజించిన జంతువులు, జీవనశైలిని స్పష్టంగా తెలిపే చిత్రాలను చెక్కారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో షాకింగ్ ఆధారాలు



**హైదరాబాద్, డిసెంబర్ 24:** ఫోన్ టాపింగ్ కేసులో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఆధారంగా ఒక పెన్ డ్రైవ్ మారడంతో దానిపైనే ఇప్పుడు ప్రత్యేక దర్యాప్తు బృందం ) విచారణ మొత్తం కేంద్రీకృతమైంది. ఫోన్ టాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక డేటా ఈ పెన్ డ్రైవ్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించడంతో కేసు మరింత కీలక దశకు చేరుకుంది. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన సమయంలో ఫోన్ టాపింగ్‌కు సంబంధించిన వివరాలను ఈ పెన్ డ్రైవ్‌లో స్టోర్ చేసినట్లు సిట్ ప్రాథమికంగా నిర్ధారించింది. ఈ పెన్ డ్రైవ్‌లో వందల సంఖ్యలో ఫోన్ నంబర్లు ఉండటంతో పాటు, వాటికి సంబంధించిన పూర్తి ప్రొఫైల్స్ కూడా భద్రపరచినట్లు అధికారులు గుర్తించారు. పెన్ డ్రైవ్‌లో రాజకీయ నేతలు, ప్రముఖ జర్నలిస్టులు, అలాగే హైకోర్టు న్యాయమూర్తులకు సంబంధించిన ఫోన్ నంబర్లు, ప్రొఫైల్స్ ఉన్నట్టు సిట్‌కు స్పష్టమైన ఆధారాలు లభించాయి. ఈ డేటా ఆధారంగానే ఎవరి ఫోన్లు టాపింగ్‌కు గురయ్యాయనే విషయాన్ని సిట్ గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ పెన్ డ్రైవ్‌లో ఉన్న సమాచారాన్ని ప్రభాకర్ రావు ముందుంచి, సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. టాపింగ్ ఎలా జరిగింది, ఎవరి ఆదేశాల మేరకు ఈ డేటా సేకరించబడిందన్న అంశాలపై లోతైన ప్రశ్నలు వేస్తున్నట్లు సమాచారం. ప్రభాకర్ రావు టీమ్ ఫోన్ టాపింగ్‌కు సంబంధించిన అనేక ఆధారాలను నాశనం చేసినప్పటికీ, ఈ పెన్ డ్రైవ్‌ను మాత్రం సిట్ స్వాధీనం చేసుకోవడం కేసులో కీలక పరిణామంగా మారింది. కేసును నిరూపించేందుకు ఈ పెన్ డ్రైవ్ బలమైన సాక్ష్యంగా ఉపయోగపడుతుందని సిట్ అధికారులు భావిస్తున్నారు. మూడు రోజుల పాటు ప్రభాకర్ రావు విచారించి, అతని నుంచి పూర్తి వివరాలు, స్పష్టమైన వివరణలను సేకరించేందుకు సిట్ సిద్ధమైంది. ఈ పెన్ డ్రైవ్ ఆధారంగా ఫోన్ టాపింగ్ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# నాచారం పరిసరాల్లో గుప్పుమంటున్న గంజాయి



**హైదరాబాద్:** నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లాపూర్, నాచారం పరిసర ప్రాంతాలలో కొంతకాలంగా గంజాయి గుప్పుమంటోంది. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడి తమ భవిష్యత్‌ను కోల్పోతున్నారు. దీనిని అరికట్టేందుకు పోలీసులు ఎన్ని రకాలుగా చర్యలు చేపట్టినా ఆగడం లేదు. నూతన సంవత్సరం సమీపిస్తున్న వేళ పోలీసుల కళ్లు గప్పి గంజాయిని విక్రయించేందుకు విక్రయదారులు సిద్ధమవుతున్నారు. గుట్టుగా జరిగే గంజాయి విక్రయాలను ఎలా కట్టడి చేయాలనేది పోలీసులకు సవాలుగా మారనుంది బతుకుదెరువు నిమిత్తం బిహార్, రాజస్థాన్, జార?ండ్ రాష్ట్రాల నుంచి వందల సంఖ్యలో యువత హైద్రాబాద్‌కు వలసవచ్చి మల్లాపూర్, గోకుల్‌నగర్, చాణక్యపురి కాలనీ, నాచారం, కార్తికేయ నగర్, బాబానగర్ పరిసర ప్రాంతాలలో ఉంటున్నారు. పలు కంపనీలలో లేబర్లుగా, అడ్డా కార్మికులుగా పని చేస్తూ కొందరు అక్రమ గంజా విక్రయాలకు పాల్పడుతున్నారు. తమ స్వస్థలం నుంచి అక్రమ మార్గంలో వెంట తెచ్చిన గంజాయిని ఇక్కడి యువతకు గుట్టుగా విక్రయించి సొమ్ము చేసుకుంటు న్నారు. గతంలో గంజాయిని విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి. గంజాయి సేవించేందుకు ఆకతాయిలు నాచారం, మల్లాపూర్ పరిసర ప్రాంతాల్లోని నిర్మానుష ప్రదేశాలను, చెరువు కట్టలను ఎంపిక చేసుకుంటున్నా రు. గంజాయి సేవించిన తర్వాత సైకోలుగా మారి వికృత చేష్టలతో స్థానికులను బెంబేలెత్తిస్తున్నారు. గంజాయి మత్తులో ఇష్టారీతిన రోడ్లపై వాహనాలను నడిపిస్తూ, ఇదేంటని ప్రశ్నించిన తోటి వాహనదారులపైనే రాళ్లతో దాడులు చేస్తున్నారు. విక్రయిస్తే కఠిన చర్యలుగంజాయిని అక్రమంగా విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. రిపీటెడ్ నేరస్థులపై పీడీ యాక్టుతో పాటు, గాంజా సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేస్తాం. విక్రయదారులతో పాటు, సేవించే వారిని కూడా అరెస్టు చేసి చట్టపరంగా శిక్షిస్తాం. పాత నేరస్థులపై నిఘా పెట్టడంతో పాటు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ వాహనాలను తనిఖీలు చేస్తున్నాం. నూతన సంవత్సరం వేళ తల్లిదండ్రులు తమ పిల్లలను ఇష్టారీతిన వదిలేయకుండా వారి పై నిఘా వేసి ఉంచాలి. పరిసర ప్రాంతాల్లో గంజాయి క్రయ విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

# నేను కాంగ్రెస్‌లోనే ఉన్నా ఎట్టకేలకు ఒప్పుకున్న దానం నాగేందర్



**హైదరాబాద్ :** తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒప్పుకున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని తెలిపారు. నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుందని దానం నాగేందర్ అన్నారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లలో గెలుస్తాయని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అంతా ప్రచారం చేస్తానని.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్‌లో ఉన్నానని ఒప్పుకున్నారు. హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ రావడంతోనే దానం నాగేందర్ ఈ ప్రకటన చేశారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# సృష్టి' కేసులో అరెస్టై బెయిల్?పై వచ్చారు - చిన్నారులను విక్రయిస్తూ అడ్డంగా బుక్కయ్యారు



**హైదరాబాద్:** చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితిరాజ్ మీడియా సమావేశంలో తెలిపారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారని అన్నారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ముఠాలో స ృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించామన్నారు. స ృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారని చెప్పారు. ఒక్కో చిన్నారిని రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ రితురాజ్? తెలిపారు."ముఠా నుంచి స్వాధీనం చేసుకున్న పిల్లలను శిశువిహార్‌కు తరలించాం. మియాపూర్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్నాం. అహ్మదాబాద్‌లోని పేద కుటుంబాల, బలహీనవర్గాలకు చెందిన పిల్లల అక్రమ రవాణా చేస్తున్నారు. పిల్లలను లక్ష్మీ, హర్ష రాయ్ అనే వ్యక్తులు అక్రమ రవాణా చేశారు. గోపాలపురం పరిధిలో 13 కేసులు నమోదయ్యాయి.

# సీపీ సజ్జనార్ వార్నింగ్ హద్దుమీరితే సంతోషం చెడుద్ది మరి

**హైదరాబాద్ :** న్యూ ఇయర్ వేడుకల్లో నిర్వాహకులు, వినియోగదారులు హద్దుమీరినా, రూల్స్ అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని హైదరా బాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. కొత్త సంవత్సరంలో సంతోషం లేకుండా పోతుందని అన్నారు. ఈవెంట్ నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధి, విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈవెంట్స్ జరిగే ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. పార్టీల నిర్వహణకు పోలీస్ అనుమతికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

# పేదవారి ఇండ్లు కూల్చడం అన్యాయం

**- సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా నిలుస్తాం.**

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి.**



**- చర్చ,గోదావరిఖని:** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అభివ ృద్ధి ,రోడ్ల విస్తరణ పేరుతో సిరి శెట్టి మల్లేష్ కు చెందిన షాపును అదికారులు కూల్చి వేశారు. అన్యాయంగా తన షాపును కూల్చి వేశారంటూ న్యాయం కోసం మల్లేష్ కుటుంబ సభ్యులతో నిరసన దీక్ష చేపట్టారు. బుధవారం బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, వీహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి నిరసన దీక్ష చేస్తున్న మల్లేష్ కుటుంబ సభ్యులను కలిసి వారి దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందరరేగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తానని అన్నారు. రామగుండంలో జరుగుతున్న అక్రమ కూల్చివేతలపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే అనధికార నిర?యాలతో రౌడీ రాజ్యం చేస్తూ ప్రజా పాలన చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. పేద ప్రజల ఇల్లు కూల్చి అభివ ృద్ధి చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ వారి అనుచరులతో ప్రజలను, ప్రతిపక్ష నాయకులను తిట్టిస్తూ పబ్బం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. సిరి శెట్టి మల్లేశం అన్ని అనుమతులతో నిర్మించుకున్న షాపును అక్రమంగా కూల్చడం అన్యాయమన్నారు. కూల్చివేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇండ్లు కూల్చివేతలో ఎమ్మెల్యే హస్తం ఉందని, దీనికి పూర్తి బాధ్యత వహించి న్యాయం చేసేంతవరకు ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని హరీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రత్నాకర్, బొబ్బిలి సతీష్, బక్కి కిషన్,రమణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ క ృష?స్వామి, బిఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీక ృష?, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ సురేష్, పోయిల రవి, మెరుగు చంద్రమౌళి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీ హరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ అత్తరుదిన్. రహమాన్,గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్,,యువరాజ్ నేత,ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ వద్ద విశ్వహిందూ పరిషత్- బజరంగ్దళ్ నిరసన







**చర్చ, పాల్వంచ** బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న హింసకు, మారణహోమానికి నిరసనగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో గల జిల్లా కలెక్టరేట్ వద్ద విశ్వహిందూ పరిషత్– బజరంగ్దళ్, దుర్గావాహిని ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి, కలెక్టర్ కార్యాలయం లోని పరిపాలన అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా "బంగ్లాదేశ్ లోని హిందువులకు రక్షణ కల్పించాలనీ, బంగ్లాదేశ్ లో జరుగుతున్న మతోన్మాద జీహాదీల దాడులను యవత్ ప్రపంచ ఖండించాలనీ" కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వం వెంటనే స్పందించి బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలనీ, అవసరమైతే ఆపరేషన్ సింధూర్ లాంటి చర్యలకు పూనుకోవాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, విభాగ్ మాతృశక్తి సంయోజిక రేగడి విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు రామాయణం శర్మ, జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్, జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధరి సీత, జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ కూసన సాగర్, బజరంగ్దళ్ జిల్లా సహ సంయోజక్ మధుసూదన చారి, జిల్లా దుర్గావాహిని సంయోజిక గంగాధరి ఇందుమతి, దుర్గావాహిని జిల్లా సహ సంయోజిక గొడ్ల ఇందుమతి, దుర్గావాహిని జిల్లా బాల సంస్కార కేంద్ర ప్రముఖ్ గొడ్ల సాయిశ్రీ , జిల్లా సామాజిక సమరసతా ప్రముఖ్ గొడ్ల రాజయ్య , బజరంగ్దళ్ కొత్తగూడెం నగర సంయోజక్ కిరణ్, బజరంగ్దళ్ పాల్వంచ ప్రఖండ సంయోజక్ రామగిరి ప్రసాద్, పాల్వంచ ప్రఖండ కార్యదర్శి దాసరి మాధవరావు, పాల్వంచ ప్రఖండ ఉపాధ్యక్షులు చల్లా లింగన్న, పాల్వంచ ప్రఖండ మాతృశక్తి సంయోజిక మందా వెంకటరమణ, పాల్వంచ ప్రఖండ మందిర అర్చక పురోహిత్ ప్రముఖ్ రాజాచార్యులు, భద్రాచలం ప్రఖండ అధ్యక్షులు తాటిపాముల తిరుపతి రావు, భద్రాచలం ప్రఖండ కార్యదర్శి కొమర్రాజు నాగేశ్వరరావు, కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు నష్టం జరగకుండా చూడండి

**- ఆర్. డి. వో. ను కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**చర్చ, జగిత్యాల:** కల్లెడ గ్రామ రైతులకు సంబంధించిన భూములు నేషనల్ హైవే 63 విస్తరణ లో కోల్పోతున్న సందర్భంగా కబ్జాలో ఉన్న రైతులు పేర్లు రాకుండా ఓనర్ నాట్ ఐడెంటిఫైడ్ అని రావడంతో అక్కడి రైతులకు అన్యాయం జరిగుతోందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.బుధవారం కల్లెడ గ్రామ రైతులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలవగా స్పందించిన ఎమ్మెల్యే కల్లెడ గ్రామ రైతులతో కలిసి ఆర్డిఓ మధుసూదన్ ను తన కార్యాలయంలో కలిసి కల్లెడ గ్రామ రైతులకు నేషనల్ హైవే 63లో భూములు కోల్పోతున్న సందర్భంగా ఓనర్ నాట్ ఐడెంటిఫైడ్ అని వచ్చిన వాటికి తిరిగి రీ సర్వే నిర్వహించి అర్హులైన భూమి కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించే విధంగా చొరవ తీసుకోవాలని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరశురామ్ గౌడ్, సీనియర్ నాయకులు మహేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ మహేశ్వర్ రావు, నాయకులు హరి కిషన్ రావు, రాజన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ వర్క్ షాప్ డీఎల్ఆర్ కార్మికుడికి గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో ఆర్థిక సాయం

**- సహకరించిన జిఎం దామోదర్,ఇతర సంఘాల నాయకులు**





**చర్చ,సింగరేణి, కొత్తగూడెం** గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న సెంట్రల్ వర్క్ షాప్ డీఎల్ఆర్ కార్మికుడు కరీం కు ఆర్థికసాయం చేసి మానవతను చాటుకున్న సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులు,డిఎ ల్ఆర్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్న కరీం అనే కార్మికుడు గత నాలుగు నెలలుగా అనారోగ్య సమస్యతో విధులకు హాజరు కాకపోవడంతో కుటుంబభారం అయింది,అతని ఆర్థిక పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్న విషయం తెలుసుకున్న సెంట్రల్ వర్క్ షాప్ గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి పిట్ కార్యదర్శి ఏ.నరేష్ వారికి ఆర్థిక సాయం చేద్దామని కోరిన వెంటనే కార్మికులకు,ఇతర సంఘాల నాయకులు ముందుకొచ్చారు. కరీం కు 27000వేల రూపాయలు ఆర్థికసాయం జిఎం దామోదర్ చేతులమీదుగా అందజేశారు.అదేవిధంగా ప్రేమ్ భాయ్ అనే మరో డీఎల్ఆర్ కార్మికురాలు అనారోగ్య సమస్యతో బాధపడుతుండడంతో ఆమెకు మరో 3వేల రూపాయలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ ఉమామహేశ్వరరావు,ఐ ఎన్ టీ యు సి పిట్ కార్యదర్శి పరమేష్ రాజు,గుర్తింపు సంఘం నాయకులు పల్నాటి ప్రశాంత్, సెంట్రల్ వర్క్ షాప్ కార్మికులు,మరియు డిఎల్ఆర్ కార్మికులు, తాతిదారులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన పణితి సైదులు





**చర్చి :వైరా** వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి ఏడవ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పిఎస్ కన్స్ట్రక్షన్ మరియు పిఎస్ సోలార్ సిస్టం నిర్వాకుడు పనితి సైదులు సుమారు 80 మంది కార్మికులకు క్రిస్మస్ పండగ సందర్భంగా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పణితి సైదులు మాట్లాడుతూ యేసు చూపిన మార్గంలో శాంతి నెలకుందని ఆయన అన్నారు. ప్రభువు చల్లని దీవెనలతో పదిమందికి సాయం చేసే శక్తి ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఎంతోమందికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలు







**చర్చ :వైరా** వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదే విధంగా ఏసుక్రీస్తు జన్మించినటువంటి పశువుల పాకను ఏర్పాటు చేసి, బాల ఏసును అందులో కూర్చోండ బెట్టారు. సెమి క్రిస్మస్ వేడుక లలో భాగంగా విద్యార్థులు ఏసుక్రీస్తును స్తుతించుతూ పాటలు పాడి నృత్యాలను ప్రదర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో "శాంతాక్లాజ్" ప్రధాన ఆకర్షణగా నిలిచి విద్యార్థులకు బహుమతులను ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరెస్పాడెంట్ డా?పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ గార్లు మాట్లాడుతూ మనం తెలిసి తెలియక చేసిన పాపాలను క్షమించడానికి ఈ భూమిమీద అవతరించిన శక పురుషుడు ఏసుక్రీస్తు. డిసెంబర్ 25, క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని మనం క్రిస్మస్ పండుగను ఆనందంగా -జరుపుకుంటున్నాం. క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని, సాటి మనిషిపై దయ, కరుణ, జాలి కలిగి ఉంటూ మన జీవనాన్ని కొనసాగించాలి అని ఆయన బోధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఆయన చూపెట్టిన మార్గంలో నడుస్తూ ఆదర్శంగా జీవించాలని హితవు పలికారు. "నిన్ను ఎలాగైతే ప్రేమించు కుంటున్నావో, అదే విధంగా నీ పొరుగు వారిని కూడా ఎలాంటి తారతమ్యాలు లేకుండా నువ్వు వారిని ప్రేమించాలని మనిషి మానవత్వంతో మసిలితే మహా పురుషుడుగా మారతాడని ఎసుక్రీస్తు నిరూపించడం జరిగిందని, ప్రతి విద్యార్థి కూడ సాటి వారిపై మనవత్వాన్ని ప్రదర్శించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాడెంట్ డా?పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ గార్లు మరియు ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ, ఏ.ఓ.నరసింహారావు గార్లు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రకృతి సేవకు అందిన పురస్కారం కృషి విజ్ఞాన్ కేంద్ర సహకారం



**చర్చ కొత్తగూడెం** రామవరం లోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయం కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రకృతి కొరకు సేవ చేస్తున్న వారిని గుర్తించి సత్కరిస్తూ జ్ఞాపికలు అందించారు. ముస్తఫా జానీ మియా తాను చేస్తున్న ప్రకృతి సేవలను గుర్తిస్తూ అలాగే మొక్కలు స్మశాన వాటికలో దత్తత తీసుకొని పెంచుతూ మొక్కలపై అవగాహన కల్పిస్తూ, అలాగే ఔషధ మొక్కలపై ప్రజలకు తెలియపరుస్తూ గత 30 ఏళు ్లగా చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ రైతు పురస్కారం అందియడం జరిగినది. రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హిందువులకు దేవాలయాలు ఉంటాయి క్రైస్తవులకు చర్చిలు ఉంటాయి ముస్లింలకు మసీదులు ఉంటాయి. రైతుల దేవాలయం కృషి విజ్ఞాన కేంద్రం ఇది ఖమ్మం జిల్లాలో ఉండడం మన రైతులకెంతో సౌభాగ్యం. ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రదర్శన బుద్ధితో చేస్తున్న పనులకు ఏళ్ల తరబడి పెరిగిన వృక్షాలను మహా వృక్షాలను నరికి వేస్తున్నారు మానవుని శ్వాస నిశ్వాసలు కథలాలంటే చెట్లే ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలియని అమాయక ప్రజలు మన మధ్యన జీవనం సాగిస్తున్నారు. నేటికీ ఇలాంటి అమాయక ప్రజలను చైతన్య పరుస్తూ ప్రకృతిపై అవగాహన కల్పిస్తూ రాబోయే తరాలకు ధరణికి ఆకుపచ్చ కోకను అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మనమందరము కలుస్తాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు కదులుతున్న మంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పర్యావరణ వేత్త ముచ్చర్ల సత్యనారాయణ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు డాక్టర్ శరత్ చంద్రకె వి కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ భరత్ బి శివ అర్టికల్చర్ కె వి కె అధికారి మొక్కల వెంకటయ్య వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రైతు సోదరులు ప్రకృతి ప్రేమికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**చర్చ: రామగిరి:** సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుం డం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకరరావు అన్నారు.బుధవారం సెంటినరీ కాలనీలోని సేవా భవన్ నందు టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, మొదలగు విభాగాలలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. విశిష్ట అతిథిగా శ్రీమతి వెంకటలక్ష్మి నాగేశ్వర రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం సింగరేణి సేవా సమితి ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోం దని అన్నారు. కావున ఈ ఉచిత శిక్షణను సద్వినియో గం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచు కోవాలని అన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొందు తూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై.పి.ఎం. వి.సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ, సేవా సభ్యులు, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# వంద సంవత్సరాలు పురస్కరించుకున్న ఎర్రజెండా రెపరెపలు..

**సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఘనంగా శత జయంతి ఉత్సవాలు**

**సీపీఐది త్యాగాల చరిత్ర..**




**చర్చ : ప్రతినిధి కుక్కునూరు**

ఎ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల శతజయించవచ్చు వాల్లో భాగంగా కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య మాట్లాడుతూ, భారతదేశ గడ్డపై మహోజ్వల పోరాటాల ,త్యాగాల చరిత్ర కలిగినది సీపీఐ అని ఆ పార్టీ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాల వేడుకలను సీపీఐ కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి.ప్రతి గ్రామ శాఖలో కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేస్తున్నారు. బుధవారం సీతారామనగరంలో శాఖా కార్యదర్శి కొమ్ము. హుస్సేన్ అధ్యక్షతన ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందరభేగా లక్ష్మయ్య మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో సీపీఐ ఆవిరావం జరిగిందనిన్నారు.దోపిడీకి పాల్పడుతున్న వర్గాలకు వ్యతిరేకంగా మార్క్స్ సింద్ధాంతాన్ని ఆచరిస్తూ ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. వేలాదిమంది అమరుల త్యాగాలతో ఈ విజయాలు సాధ్యమయ్యా యనిన్నారు.ఈ వంద సంవత్సరాల ఉద్యమాలను, పోరాటాలను, విజయాలను ప్రజలకు వివరిస్తూ మరింత పట్టుదలతో సీపీఐ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అయితా.సురేష్ బాబు,మైసాక్షి. వెంకటా చారి,కురాకుల.బాబురావు, మడిపల్లి. రమణయ్య,పల్లెల. భిక్షం, వరసా. పాపారావు, ఎకో.సోమరాజు,నవీన్,వెంకట్, ఎర్రయ్య, ఉంగ, కంగాల. లక్ష్మీ పాల్గొన్నారు.

# నెల రోజుల్లో పంచాయతీలకు నిధులివ్వాల్సిందే

- నెల రోజుల్లో పంచాయతీలకు నిధులివ్వాల్సిందే లేకుంటే హైదరాబాద్ నడిబొడ్డున స్థానిక ప్రజాప్రతినిధులతో పరేడ్ నిర్వహిస్తాం
- కాంగ్రెస్ సర్కార్ కు కేంద్ర మంత్రి బండి సంజయ్ డెడ్ లైన్ రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్పంచులంతా కలిసి రావాలి
- కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి గ్రామాలకు నిధులొచ్చేదాకా పోరాడతాం
- కరీంనగర్ ఎంపీ పరిధిలోని బీజేపీ సర్పంచులను గెలిపించిన 108 గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా
-ఆయా గ్రామాల్లో . ఊరికో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తా
- ఆయా పీహెచ్ సీలకు అవసరమైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందజేస్తా
-ఆయా సర్కారీ స్కూళ్లలో టాయిలెట్లను ఏర్పాటు చేయిస్తా విద్య, వైద్యానికి నా తొలి ప్రాధాన్యత
- 9వ తరగతి చదివే విద్యార్థులకు సర్పంచ్ ల ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేయిస్తా
- సర్పంచ్ పదవి కాదు మీ ఊరి బాధ్యత
- ప్రజలకు కష్టమొస్తే ఆదుకునే తండ్రి బాధ్యత సర్పంచ్ లదే
- ఇతర సర్పంచ్ లకు ఆదర్శంగా ఉండేలా బీజేపీ సర్పంచులు వ్యవహరించాలి
- బాసిజం చేస్తే ప్రజల్లో వ్యతిరేకత మొదలైనట్లే అడ్డగోలు హామీలిస్తే ఇబ్బందుల్లో పడతారు
- పార్టీ గుర్తుతో పంచాయతీ ఎన్నికలు నిర్వహించి ఉంటే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చేది కాదు
- కరీంనగర్ ఎంపీ పరిధిలో గెలిచిన బీజేపీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల అత్మీయ సన్మాన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్బీజేపీ మద్దతుతో గెలిచిన 108 మంది సర్పంచులను ఘనంగా సన్మానించిన కేంద్ర మంత్రి
- ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సైతం సన్మానించిన బండి సంజయ్













**చర్చ :-బ్యూరో కరీంనగర్**
రాబోటయే నెల రోజుల్లో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి హైదరాబాద్ లో పరేడ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. నిధులను మంజూరు చేసిన తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ సాకుతో నిధుల విడుదలలో జాప్యం చేస్తే కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సర్పంచులను గెలిపించిన గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో బీజేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు%ొప్రజల ఆశీర్వాదంతో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులందరికీ హృదయ పూర్వక అభినందనలు. సర్పంచ్ గిరి చేయాలంటే ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సహకారం తప్పనిసరి. ఈ ముగ్గురు కలిసి ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యం.మీ గెలుపు కోసం కుటుంబ సభ్యులతోపాటు కార్యకర్తలు, సీనియర్ నాయకులు అంతా కలిసి క్రుషి చేశారు. వీళ్లందరి క్రుషివల్లే 108 మంది సర్పంచులను బీజేపీ మద్దతుతో గెలిచారు. దాదాపు 100 స్థానాల్లో అతి తక్కువ ఓట్లతో ఓడిపోయి రెండో స్థానంలో నిలిచారు.సర్పంచ్, ఉప సర్పంచ్ అంటే పదవి కానే కాదు. ప్రజలు మీకిచ్చిన బాధ్యత మాత్రమేనని గుర్తుంచుకోవాలి. ప్రజలకు ఆపదొస్తే, కష్టమొస్తే ఆదుకునే తండ్రి బాధ్యత సర్పంచ్ లదే. డాక్టర్లు, అధికారులతో సత్సంబంధాలు పెంచుకోవాలి. మీ గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుండాలి. చిరునవ్వుతో పలకరించడమే కాకుండా నడక, నడతలో మంచి తనం ఉండాలి. బీజేపీ గ్రామ సర్పంచ్ అంటే%ొ% ఇతర గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసుకునేలా వ్యవహరించాలి. బాసిజం చేయాలని చూస్తే ప్రజల్లో వ్యతిరేకత మొదలైనట్లేనని గుర్తుంచుకోండి. అడ్డగోలు హామీలిస్తే ఇబ్బందుల్లో పడతారు. గ్రామాల్లో మొదట చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి. గత రెండేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు నయాపైసా ఇయ్యలే. రాబోయే కాలంలో నిధులిస్తుందనే నమ్మకం కూడా లేదు. అంతో ఇంతో నిధులిచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసేది కేంద్రమే. పార్టీ గుర్తుతో ఎన్నికల్లోకి వెళితే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఈ విషయం తెలిసే పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి గెలిచిన వాళ్లంతా కాంగ్రెసోళ్లేనని గంప కింద కమ్మేస్తోంది. ఇకపై బీజేపీ సర్పంచులున్న 108 గ్రామాల అభివృద్ధికి నా మొదటి ప్రాధాన్యత. ఇతర గ్రామాలకు ఆదర్శంగా ఆయా గ్రామాలను తీర్చిదిద్దుతా. ఎంపీ లాడ్స్ తోపాటు సీఎస్సార్ ఫండ్స్ తీసుకొస్తా. ప్రతి గ్రామంలో ఒక వాటర్ ప్లాంట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నా. ప్రతి స్కూల్ లో టాయిలెట్లను నిర్మిస్తాం. ప్రతి గ్రామంలో విద్య, వైద్యం నా తొలి ప్రాధాన్యత. అతి త్వరలో 9వ తరగతి చదివే విద్యార్థులకు సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేయిస్తా. ప్రైవేట్ ఆసుపత్రుల్లో లేని పరికరాలను కూడా కరీంనగర్, వేములవాడ, హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందజేసిన. ఇకపై బీజేపీ సర్పంచ్ లు గెలిచిన గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కోసం అవసరమైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందిస్తా.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. మేం మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందించేందుకు సిద్ధంగా ఉన్నా. అయితే తగిన సిబ్బందిని నియమించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్ లైన్ ఇస్తున్నా. రాబోయే నెల రోజుల్లో గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి. ఎలక్షన్ కోడ్ రాక ముందే నిధులు రిలీజ్ చేయాలి. ఆ తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లోకి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నా. ఎన్నికల సాకుతో తప్పించుకోవాలనుకుంటే మాత్రం బీజేపీ పక్షాన తగిన గుణపాఠం చెబుతాం. కాంగ్రెస్ సర్కార్ ను నిద్రపోనివ్వం. ప్రభుత్వ మెడలు వంచి పంచాయతీలకు నిధులిచ్చేదాకా పోరాడతాం. గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర నిధులను డైవర్ట్ చేసి పంచాయతీలను సర్వనాశనం చేసింది. ఈసారి ఆ పరిస్థితి రాకూడదంటే కేంద్ర నిధులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పంచాయతీలకు నిధులిచ్చేదాకా పోరాడతాం. ఈ విషయంలో బీజేపీతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచులు కూడా కలిసి రావాలని కోరుతున్నా. సర్కార్ మెడలు వంచి నిధులు తీసుకొచ్చే బాధ్యతను రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ తీసుకుంటుంది. బీజేపీ సర్పంచులన్న గ్రామాలతోపాటు మిగిలిన గ్రామాల అభివృద్ధి విషయంలోనూ సహకరిస్తా. ఆయా గ్రామాల్లో గెలిచిన సర్పంచులు సైతం ఇగోలను పక్కనపెట్టి అభివృద్ధి విషయంలో కలిసి రావాలి. బీజేపీ పక్షాన గెలిచిన సర్పంచులు సైతం తమ గ్రామాల్లో ప్రత్యర్థి పార్టీలు బలపర్చిన అభ్యర్థులను కలుపుకుపోవాలి. అందరూ కలిసి గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. గెలిచిన వాళ్లే కాదు.. పార్టీ కోసం పోటీ చేసి ఓడిపోయిన నాయకులకు కూడా అభినందనలు చెబుతున్నా. పార్టీ బలపర్చిన అభ్యర్థులంతా గెలిపించుకునేందుకు పార్లమెంట్ కు వెళ్లకుండా అమిత్ షా నుండి అనుమతి తీసుకుని కరీంనగర్ లో మకాం వేసి ఏం చేశానో మీకు తెలుసు. కొంత మంది కార్యకర్తలు పోటీ చేయాలంటే నామినేషన్ వేయడానికి కూడా పైసల్లేని పరిస్థితి. అయినా 500 పంచాయతీల్లో పోటీ చేసి బీజేపీ ఉనికి చాటారు. ఓడినపప్పటికీ వాళ్ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో అభివృద్ధి నిధులు వెచ్చిస్తానని మాట ఇస్తున్నా. చివరగా నేను చెప్పేదొక్కటే. గెలిచాక సర్పంచుల ప్రవర్తనలో మార్పు రావొద్దు. ప్రజలను చిరునవ్వుతో పలకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి క్రుషి చేయాలని కోరుతున్నా.

## ఐక్యతకు, మతసామరస్యానికి ప్రతీక క్రిస్మస్ పండుగ - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**- క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల**



**చర్చ, పాల్వంచ** మత సామరస్యానికి, ఐక్యత కు ప్రతీకగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్టమస్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా పాల్వంచ ఆరోగ్య మాతా చర్చ్ విచారణ గురువు ఫాదర్ విజయరావు ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ పంపిణీ చేశారు. పాతపాల్వంచలోని కొత్వాల స్వగృహానికి ఫాదర్ విజయరావు వెళ్లి కేక్ ను అందచేశారు. ఈ సందర్భంగా కొత్వాల కేక్ కట్ చేసి, ఫాదర్ ను శాలువా తో సన్మానించారు. క్రైస్తవ సోదరులకు కొత్వాల క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, సహనం, కరుణ, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం అందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మాతా చర్చ్ కమిటీ సభ్యులు గుర్రం వెంకటరత్నం, ప్రకాష్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, గంధం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## జి.ఎం దంపతులకు ఆత్మీయ సన్మానం




**చర్చ: రామగిరి :**ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకర రావు లను సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ, ఇతర సభ్యులు స్థానిక సేవా భవన్ లో బుధవారం ఘనంగా సన్మానించారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, డివై పిఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ రాజేశం, సేవా సభ్యులు మల్లేశ్వరి, సుజాత, రాణి, స్వర్ణ లత, సుధ, అశ్విని, అస్మా తోపాటు ఇతర సభ్యులు, పాల్గొన్నారు.

## యువతకు క్రీడా సామగ్రి అందించిన కుంజ సూర్య



**చర్చ డిసెంబర్ 24 : (మంగపేట)** యువకులు చదువు తో పాటు క్రీడాలలో రాణించాలని యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ కుంజ సూర్య అన్నారు.బుధవారం మంగపేట మండలం బ్రాహ్మణపల్లి గ్రామం లో యూత్ కి మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ ఆదినా రాయణ ఆధ్వ ర్యంలో గ్రామాల్లోని యువకులు ప్రోత్సా హిస్తు రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో ఎదగాలనే ఉద్దేశ్యం తో యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ కుంజ సూర్య ఇచ్చి వాలీబాల్ క్రికెట్ కిట్ బ్రాహ్మ ణపల్లి మాజీ సర్పంచ్ సున్నం ఆనందం తన చేతుల మీదుగా యువకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాడిశ నరేష్,కోరం నర్సింగరావు, నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**- భారతదేశ ప్రజలకు ఆనందం,ప్రేమ,శాంతి, సహనం ప్రసాదించాలని ఆకాంక్షించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్**




**చర్చబీభద్రాచలం:** భద్రాచలంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలుయేసుక్రీస్తు జన్మదినాన్ని స్మరిస్తూ రాబోయే క్రిస్మస్ పండగ భారతదేశ ప్రజలకు ఆనందం,ప్రేమ,శాంతి, సహనం ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ గిరిజన ఇంజనీరింగ్ శాఖ భద్రాచలం కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ తెలిపారు. ఈ సందర్రేగా ఉద్యోగులంతా కలిసి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ..జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమ, శాంతి,ఐక్యత భావాలను పెంపొందించేలా ఉంటాయన్నారు.క్రైస్తవ సోదరులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటస్వామి, కార్యాలయ సిబ్బంది భవాని బుచ్చులు, వెంకన్న, బుచ్చిబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ భాష బోయిన రవికుమార్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా సివిల్ ఏజీఎం గారికి సివిల్ టెండర్ విషయమై వినతి పత్రం ఇవ్వడం జరిగింది



**చర్చ : సింగరేణి,** గత 20 సంవత్సరాల నుంచి జీఎం ఆఫీస్ వర్క్ షాప్ వీకే సెవెన్ పీవీకే జీకే ఓ సి కలుపుకొని సివిల్ టెండర్ పిలవడం జరిగేది కానీ కొత్తగా జీఎం ఆఫీస్ వర్క్ షాప్ కట్టడం వలన పాత జీఎం ఆఫీస్ వర్క్ షాప్ క్యాన్సిల్ అయిందని తక్కువ మంది తోటి రెండు నెలల కిందట టెండర్ పిలవడం వలన 8 మంది స్కావెంజర్స్ స్లీపర్లు కలుపుకొని రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిన తరుణంలో సివిల్ ఏజీఎం గారిని కలిసినప్పుడు పూల్ మాస్టర్ ల కింద కొత్త జీఎం ఆఫీస్ వర్క్ షాప్ పనిచేసే విధంగా ఆ కార్మికులకి చెప్పడం జరిగింది కొత్త టెండర్ వచ్చినప్పుడు ఈ ఎనిమిది మంది కార్మికులను కూడా ఆ కొత్త టెండర్లు తీసుకుంటామని చెప్పినప్పటి కి ఇప్పటికి రెండు నెలలు గడుస్తున్న టెండర్ ఓపెన్ కాలేదని ఈ రోజున సంఘం ఆధ్వర్యంలో ఏజీఎం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఏజీఎం గారు సానుకూలంగా స్పందించి ప్రాసెస్ నడుస్తుంది నోటు కూడా తయారయింది పది పదిహేను రోజులలో టెండర్ ఓపెన్ చేసి ఆ పాత కార్మికులని మల్ల తిరిగి విధుల్లోకి తీసుకుంటామని కూడా హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో %జనెఎ% ఆఫ్ లోడింగ్ ఇంచార్జ్ రామచందర్ పాల్గొనడం జరిగింది.

## ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం



హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్తోటపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ పాఠశాల భవనం ప్లేస్ లో నూతన భవనాన్ని నిర్మిస్తామని హామీ,వివో భవనాన్ని మంజూరు చేస్తామని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు ,సర్పంచ్ బంక లక్ష్మీ , వెటర్నరీ డాక్టర్లు రమేష్ ,వెంకట్ రెడ్డి ,సుకన్య ,ఇతర ముఖ్య నేతలు,అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్గొర్రెలకు నట్టల మందు వేసిన మంత్రి పొన్నం ప్రభాకర్తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ లక్షలాది గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల మందు పంపిణీ చేస్తుందిచాలా సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని మరిచిపోయారు..ప్రజా పాలన ప్రభుత్వం తిరిగి పునఃప్రారంభించిందిగొర్రెల, మేకల కాపరులకు విజ్ఞప్తి చేస్తున్న మీ దగ్గరున్న వెటర్నరీ డాక్టర్ ను సంప్రదించి నట్టల మందు ఉపయోగించుకోవాలి
ఈ మందు వల్ల గొర్రెలు ,మేకల లో ఉన్న పురుగులు చనిపోయి వాటి ఎదుగుదల పెరుగుతుంది గ్రామగ్రామాన గొర్రెల దగ్గరకు వెళ్ళి నట్టల మందు వేయాలని వెటర్నరీ డాక్టర్ లకు సూచనలు చేస్తున్నప్రభుత్వ లక్ష్యాన్ని చేరాలి గొర్రెల మేకల దారులు ఉపయోగించుకోవాలి.

## మంచిర్యాల జోన్ పరిధిలో పోలీస్ నాకాబంది.

**అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో ఏకకాలంలో తనిఖీలు...**
**మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు.**
**రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు.**



**చర్చ,గోదావరిఖని:**రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఉత్తర్వుల మేరకు మంచిర్యాల జోన్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏక కాలంలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. అక్రమ రవాణా,ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లు నేరాల నియంత్రణ కు తనిఖీ లు నిర్వహించినట్లు పేర్కొన్నారు. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించి, ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వాహన దారులకు జరిమానా విదిస్తూ,కేసులు నమోదు చేశారు. మంచిర్యాల జోన్ లో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి నిర్వహించినట్లు పేర్కొన్నారు.తనిఖీలలో ప్రజలు సహకరించాలని మంచిర్యాల జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మానకొండూర్ ఎమ్మెల్యేకు పరాభావం

**- ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోండి**
**- కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోను విస్మరించడం బాధాకరం**
**- ప్రోటోకాల్ పాటించకపోవడం దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించడమే**
**- జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్**
**- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు**



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:–** ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ , జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫిర్యాదు చేశారు. కరీంనగర్ సి.ఎస్.ఐ చర్చి ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలు జిల్లా యంత్రాంగంచే నిర్వహించారు. ఈ ముందస్తు క్రిస్మస్ వేడుకలలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నగర ప్రతినిధులను కలుపుకొని సంబంధిత అధికారులు కార్యక్రమాన్ని సమన్వయం చేసే ప్రయత్నం చేసారన్నారు. కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారని, వారి ఫోటోలను, వారు కార్యక్రమంలో మాట్లాడిన విషయాలను అటు మీడియాకు కానీ, క్యాంప్ కార్యాలయానికి కానీ పంపించకుండా పూర్తిగా విస్మరించారని లేఖలో తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్యేకు ఇలా అవమానించడం ఇదే మొదటిసారి కాదని, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో (7వ వార్డు) వారి నియోజకవర్గం పరిది అయినప్పటికీ కార్యక్రమం అంశాలు అధికారిక ఫోటోలు, సమాచారంలో పొందుపరచలేదని ఆయన గుర్తు చేశారు. ఒక ఉన్నత విద్యావంతుడు, అత్యంత గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న ఒక దళిత ప్రజాప్రతినిదిని విస్మరించడం వల్ల ప్రజల్లో అయోమయం ఏర్పడుతోందని, అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వకంగా సామాజిక అంశాలను పరిగనణలోకి తీసుకొని ఇలా వ్యవహరిస్తుందా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి అని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులకు తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వడం అత్యంత అవసరమని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో దళితుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవలసి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి అనిల్, జీడి రమేష్, సముద్రాల లక్ష్మణ్, జుంజుపల్లి వివేక్, గొట్టె బాబు, కనకం విద్యాసాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు జాల గ్రామంలో జనతా ఫౌండేషన్ సహకారంతో వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు చేయూత కార్యక్రమం

**- జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు శ్రీ బేర శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ**
**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్**





**చర్చ, పాల్వంచ** పాల్వంచ మండలం, బంగారు జాలు గ్రామంలో వృదాలు ,వికలాంగులు తీవ్రమైన చలికాలంలో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి చలించి వారికి ఆసరాగా నిలిచిన జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర శ్రీ లక్ష్మీ. జనతా ఫౌండేషన్ ద్వారా తనకున్నంతలో అనేక సేవా కార్యక్రమాలు, ప్రభుత్వం పాఠశాల విద్యార్థినిలకు అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయా కోలాటం నృత్యము, ఉచిత శిక్షణ ,విద్య, వైద్యానికి ఇబ్బందులు పడుతున్న కష్టకాలంలో తనకున్నంతలో స్పందిస్తూ సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యతతో పేదవారిపట్ల మానవత వ్యక్తిత్వంతో సహాయపడాలని లక్ష్యంతో ముందడుగు వేస్తు సమాజ సేవ చేస్తున్నటువంటి జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర శ్రీ లక్ష్మీ కి ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జనత ఫౌండేషన్ సభ్యులు నజియా, లావణ్య , మల్లేష్ , శెట్టిపల్లి సర్పంచ్ కొర్స వీరబాబు , సోడే మధు, బంగారు జాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యా, సంక్షేమ రంగాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు






**చర్చ, ఖమ్మం** డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకం అర్హులైన లబ్ధిదారునికి చేరాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజల ప్రగతిని దృష్టిలో పెట్టుకొని అధికారులు, ఉద్యోగులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, అయితే నిర్లక్ష్యాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే ప్రభుత్వ జీతాలు వస్తున్నాయని, అందుకే ప్రతి ఒక్కరూ ప్రజలకు జవాబుదారులుగా ఉండాలని అన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే మానవ సంపద సృష్టి కీలకమని తెలిపారు.అందుకే విద్యారంగం పై ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్,ల్ నిర్మాణం, ప్రభుత్వ, జిల్లా పరిషత్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలకు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బిల్లులను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని, ఆలస్యం జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే, గిరిజన రైతుల అభివృద్ధి కోసం ఇందిరా సౌర గిరి జలవికాసం పథకం ద్వారా ఉచిత సోలార్ విద్యుత్తు, పంపుసెట్లు, డ్రిప్, ప్లాంటేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు.ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే ప్రజా ప్రభుత్వ ధ్యేయం. ప్రజా సంక్షేమమే ప్రతి నిర్ణయానికి కేంద్రబిందువు అని డిప్యూటీ సీఎం అన్నారు.

## కౌనిజర్ల గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం





**చర్చ, ఖమ్మం** ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా, వైరా నియోజకవర్గం కొనిజర్ల మండలం తనికెళ్లలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన నాణ్యత, బోధన ప్రమాణాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు డిప్యూటీ సీఎం గారు అకస్మికంగా గురుకులాన్ని సందర్శించారు.గురుకుల వసతి గృహ భవనాన్ని పరిశీలించిన అనంతరం విద్యార్థులు, ప్రిన్సిపల్తో మాట్లాడి, విద్యార్థుల సంఖ్య, మెనూ అమలు, భోజన సమయాలు, గత విద్యార్థుల ప్రగతి వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్లో వంట పాత్రలను తనిఖీ చేసి, విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. భోజనం సందర్భంగా వారు వచ్చిన ప్రాంతాలు, స్థానిక బోధన నాణ్యత, మెనూ అమలు వంటి అంశాలపై విద్యార్థినీలతో నేరుగా సంభాషించారు. తదుపరి లైబ్రరీని సందర్శించి గ్రూప్%-×%, గ్రూప్%-××% వంటి పోటీ పరీక్షలకు అవసరమైన అవగాహన, పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. దోమల నివారణ కోసం విద్యార్థినీలు తయారు చేస్తున్న అగరవత్తుల తయారీ విధానాన్ని చూసి, వాటిని బ్రాండింగ్ చేసి మార్కెట్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్కు సూచనలు ఇచ్చారు.విద్యార్థుల హెల్త్ యాప్, ఆరోగ్య కార్డుల వివరాలను తెలుసుకున్న డిప్యూటీ సీఎం, విద్యార్థినీలు స్వయంగా వేసిన చిత్రాలను బహుమతిగా స్వీకరించి, గురుకుల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా జరిగిన ఈ ఆకస్మిక పర్యటన గురుకులంలోనే కాకుండా సర్వత్రా విశేష ఆసక్తిని కలిగించింది.

## ట్రెక్కింగ్ ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు ప్రకృతి పట్ల బాధ్యత పెరుగుతుంది : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం** ట్రెక్కింగ్ చేయడం ద్వారా యువతలో శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు ప్రక ృతి పట్ల బాధ్యతాభావం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలో "ఏరు ఫెస్టివల్" కార్యక్రమంలో భాగంగా బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస నగర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం గుట్టపై ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌తో పాటు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ స్వయంగా పాల్గొని గుట్టపై కొంత దూరం వరకు ట్రెక్కింగ్ చేశారు. ట్రెక్కింగ్ సమయంలో పరిసర ప్రాంతాల్లోని అటవీ సంపద, సహజ ప్రక ృతి అందాలను పరిశీలిస్తూ యువతతో కలిసి ఉత్సాహంగా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అనంతరం గుట్టపై ఉన్న హిల్ వ్యూ పాయింట్‌ను సందర్శించి అక్కడి నుంచి పాల్వంచ పట్టణాన్ని వీక్షించారు. ఈ సందరరేగా ఆ ప్రాంతంలోని సహజ ద ృశ్యాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతపై అధికారులు యువతతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆలయ బాధ్యులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాల్వంచ ప్రాంతంలో ఇలాంటి ప్రక ృతి సౌందర్యంతో కూడిన పర్యాటక ప్రాంతాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటం గర్వకారణమని తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రక ృతికి దగ్గరగా ఉల్లాసంగా గడపడానికి ఇది అత్యంత అనుకూలమైన ప్రదేశమని అన్నారు. యువత, విద్యార్థులు ఇలాంటి ట్రెక్కింగ్ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా శారీరక ద ృఢత్వం పెరగడమే కాకుండా ప్రక ృతి సంరక్షణపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రక ృతి ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహిం చేందుకు "ఏరు ఫెస్టివల్" ద్వారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పర్యాటక అభివ ృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి యం. పరంధామ రెడ్డి, తహసీల్దార్లు దుర్గాప్రసాద్, భగవాన్ రెడ్డి, ఆలయ బాధ్యులు కొత్త వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, టీఎస్జిఓ ప్రతినిధి చైతన్య భార్గవ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కోచ్‌లు నాగేంద్ర, కల్యాణ్ (ఆర్చరీ), నబీ (రైఫిల్ షూటింగ్), రమేశ్ (టైక్వాండో), వివిధ క్రీడాకారులు, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల పాల్వంచ ప్రిన్సిపల్ అనురాధ, పీడీ శ్వేత, విద్యార్థులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యేసు బోధనలు విద్యార్థులకు స్ఫూర్తి దాయకం

**- విశ్వశాంతిలో క్రీస్తు జన్మదిన వేడుకలు.**






**చర్చ, సత్తుపల్లి:** యేసు క్రీస్తు బోధనలు విద్యార్థుల చదువు, ప్రవర్తన, జీవిత లక్ష్యాలను తీర్చిదిద్దడంలో సహాయపడతాయనీ విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం విశ్వశాంతి లో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు జరిగాయి. క్రీస్తు ఖ్యాతిని గుర్తు చేసే గీతాలకు న ృత్యాలు చేశారు. కేకు కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ. ఈ బోధనలు అలవర్చుకుంటే విద్యార్థులు స్నేహితులతో, ఉపాధ్యాయులతో సౌహార్దంగా ఉండడం నేర్చుకుంటారు. ప్రేమ, దయ, సేవాభావం, క్షమ గుణం వలన కోపం, ద్వేషం తగ్గి మంచి మనసు కలుగుతుందన్నారు. విద్యార్థులు అహంకారం లేకుండా వినయం, సహాయం చేయడం ,ఆత్మవిశ్వాసం , ధైర్యం, సహనం, క్రమశిక్షణ, ఇతరులను గౌరవించడం అలవర్చుకోవా లని సూచించారు. మంచి జీవన మార్గం, మంచి ఆలోచనలు అలవరచుకున్నవారు మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు. యేసు బోధనలు విద్యార్థుల్లోమంచి వ్యక్తిత్వం, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం పెంచి, వారిని విజయవంతమైన, మానవత్వం గల వ్యక్తులుగా తయారు చేస్తాయని పేర్కొన్నారు. యేసు క్రీస్తు ప్రపంచానికి ప్రేమ, శాంతి, క్షమ అనే గొప్ప విలువలను బోధించారు. "ప్రేమించండి %--% సేవ చేయండి %--% క్షమించండి" అన్నది ఆయన జీవిత సందేశం అన్నారు. యేసు బోధించిన ప్రేమ వల్ల మనం ఇతరులను గౌరవించడం నేర్చుకుంటాం. క్షమ వల్ల కోపం, ద్వేషం దూరమవు తాయి. నిజాయితీ వల్ల మన జీవితం వెలుగొందుతుం దన్నారు. క్రిస్మస్ ట్రీ, కేక్, స్టార్ ప్రాధాన్యతలను వివరించారు.

## యువతకు నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం** జిల్లాలోని యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ఎస్సి(లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్) రీడింగ్టన్ ఫౌండేషన్ (సిఓఎల్టీఈ) సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ సపోర్ట్ కార్యక్రమాన్ని బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో లాజిస్టిక్స్ రంగంలో ఎల్ఎస్సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్) మరియు రీడింగ్టన్ ఫౌండేషన్ (సిఓఎల్టీఈ) సంస్థల ద్వారా రియల్‌టైమ్ ఫోర్క్‌లిఫ్ట్ ఆపరేటర్, సప్లై చైన్ అసోసియేట్, ఎగుమతి%--%దిగుమతి (ఎక్స్పోర్ట్ ఇంపోర్ట్) ఎగ్జిక్యూటివ్ కోర్సులలో పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు వసతి, భోజన సౌకర్యాలతో పాటు 100 శాతం ప్లేస్‌మెంట్ సపోర్ట్ కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం నెలకు సుమారు రూ.13,000 నుండి రూ.18,000 వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నందున, జిల్లాలోని పేద కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఇది ఒక గొప్ప అవకాశమని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఈ ఓరియంటే షన్ కార్యక్రమానికి మొత్తం 51 మంది యువతీ, యువకులు హాజరయ్యారు. వారికి కౌన్సెలింగ్ మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించగా, శిక్షణ విధానం, ఉద్యోగ స్వరూపం (జాబ్ ప్రొఫైల్) వివరాలను ఎల్ఎస్సి సెంటర్ హెడ్ మధురాణి గారు మరియు మేనేజర్ మౌనిక గారు వివరించారు. ఎంపిక ప్రక్రియ లో భాగంగా 6 మంది రియల్‌టైమ్ ఫోర్క్‌లిఫ్ట్ ఆపరేటర్, 13 మంది సప్లై చైన్ అసోసియేట్, 10 మంది ఎగుమతి%--దిగుమతి ఎగ్జిక్యూటివ్ కోర్సులకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ విద్యా చందన, ఏపిఎం వెంకయ్య, ఈడిఎం సైదేశ్, సి.హెచ్. నాగ నంద్ (బీసీ కార్పొరేషన్) తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ రెహమాన్

**- రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.**






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం** కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ బుధవారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ సందరరేగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ముందుగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పని చేసే సిబ్బంది కోసం ప్రక్కనే ఉన్న భావనంలో విశ్రాంతి గదులను ప్రారంభి ంచారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై నిత్యం పట్టణ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్ నెల చివరి వారంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో తమ వంతు భాద్యతలను నిర్వర్తించాలని సూచించారు. రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ లకు పాల్పడే వారికి జరిమానాలు విధించాలని అన్నారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ విధుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలకు సేవలందించాలని కోరారు. చివరగా పోలీస్ స్టేషన్లో అధికారులు, సిబ్బంది మధ్యలో సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మీ డబ్బు-మీ హక్కు'ను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం** వివిధ కారణాల వల్ల సంవత్సరాలుగా క్లెయిమ్ చేసుకోకుండా మిగిలిపోయిన ఆర్థికపరమైన ఆస్తులను తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష'త్మకంగా ప్రారంభించిన 'మీ డబ్బు %--% మీ హక్కు' కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు విస్త ృతంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో 'మీ డబ్బు %--% మీ హక్కు' కార్యక్రమంపై వివిధ బ్యాంకులు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో విస్త ృతస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'మీ డబ్బు %--% మీ హక్కు' నినాదంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ప్రజలకు చెందవలసిన కానీ ఇప్పటివరకు క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, బీమా పాలసీల రాబడులు, ఇతర ఆర్థిక సంస్థల వద్ద నిలిచిపోయిన మొత్తాలను తిరిగి పొందేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అన్నారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న 'ఉద్గమ్' (%ఖణ ౯ూవీ%) వెబ్‌సైట్ ద్వారా తెలుసుకుని, సంబంధిత బ్యాంకులను సంప్రదించడం ద్వారా సులభంగా క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో సుమారు రూ.46 కోట్ల మేర అన్‌క్లెయిమ్ డిపాజిట్లు ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ మొత్తాలు తిరిగి ప్రజలకు చేరితే వారి ఆర్థిక భద్రతకు, కుటుంబాల సంక్షేమానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రజల్లో అవగాహన మరింత పెంచేందుకు ఏపీఎం పరిధిలోని సీసీలు, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు గ్రామ స్థాయిలో ఇంటింటి ప్రచారం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వ ృద్ధులు, మహిళలు, నిరక్షరాస్యులు ఈ అవకాశాన్ని కోల్పోకుండా అవసరమైన సహాయం అందించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ శాఖల్లో పేరుకుపోయిన అన్ని అన్‌క్లెయిమ్ డిపాజిట్లను డిసెంబర్ 31లోపు తప్పనిసరిగా క్లియర్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయకపోతే సంబంధిత శాఖాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. అన్ని శాఖలు తమ పరిధిలో ఉన్న అన్‌క్లెయిమ్ డిపాజిట్ల పూర్తి వివరాలను సమగ్ర నివేదికల రూపంలో జిల్లా పరిపాలనకు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ బ్యాంకుల్లో ఉన్న అన్‌క్లెయిమ్ డిపాజిట్లను విజయవంతంగా క్లెయిమ్ చేసుకున్న కుంజ భద్రమ్మ, కందుల మనమ్మ, గొప్పన బాలమ్మ, మిట్టపల్లి అహల్య, తోట అపర?, సిహెచ్. పాండురంగారావు తదితర లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. అదేవిధంగా ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖలు, బ్యాంకులకు సంబంధించిన అన్‌క్లెయిమ్ డిపాజిట్ల ఫారములు స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, అక్కడే దరఖాస్తుల పరిశీలన, మార్గదర్శనం అందించారు. ప్రజలకు అవసరమైన పత్రాలు, ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రిజర్వ్ బ్యాంక్ ఎల్డీఓ శ్రీనివాస్, ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, నాబార్డ్ డీడీఎం సుజిత్ కుమార్, యూనియన్ బ్యాంక్ డీజీఎం హనుమంత్ రెడ్డి, డిజిపి రీజినల్ మేనేజర్ నాగరాజు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, వినియోగదారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దక్షిణాది రాష్ట్రాల ఈత పోటీలకు కంకణాల స్వరణ్, భువన్ ఎంపిక



**చర్చ :-బ్యూరో కరీంనగర్** ఈనెల 27 నుంచి 29 వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో నిర్వహించనున్న దక్షిణాది రాష్ట్రాల ఈత పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కంకణాల స్వరణ్ అర్హత సాధించారు. ఈనెల 8, 9 తేదీలలో ఆదిలాబాద్ లో తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో బాలుర విభాగంలో గ్రూప్ వన్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో స్వరణ్ రాణించి సిల్వర్ మెడల్ ని సాధించారు. రాష్ట్రస్థాయి పోటీలలో రాణించడంతో స్వరణ్ ను సౌత్ జోన్ లెవెల్ క్రీడలకు క్రీడా శాఖ అధికారులు ఎంపిక చేశారు. అదేవిదంగా వాటర్ పోలో జట్టుకు భువన్ ఎంపిక కావడం జరిగింది ఈ సందరరేగా స్వరణ్, మరియూ భువన్ ను ఉమ్మడి జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ క ృష?మూర్తి, డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్, కోచ్లు చంద్రశేఖర్ , సంపత్ , శ్రీకాంత్ అభినందించారు

# శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు




**చర్చ:- హుస్నాబాద్:** శ్రీ స్వయంభు రాజేశ్వర స్వామి దేవస్థానం ,పొట్లపల్లి గ్రామం, మండలం హుస్నాబాద్, సిద్దిపేట జిల్లా యందు బుధవారం రోజున హుండీలు లెక్కింపగా 8,12,132/- రూపాయలు అక్షరాల ఎనిమిది లక్షల పన్నెండు వేల ఒక వంద ముప ది రెండు రూపాయలు ఆదాయము వచ్చినది. ఇట్టి హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు శ్రీ రమణా రెడ్డి గారి పర్యవేక్షణలో లెక్కించడం జరిగినది. , ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీ పి కిషన్ రావు, గోమాత సేవా పరిషత్ హుస్నాబాద్ సభ్యులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 34 అండర్ ఇన్వెస్టిగేషన్ అట్రాసిటీ కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిబంధనల ప్రకారం విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. అత్యాచారానికి గురైన మహిళలకు భరోసా కల్పించేందుకు భరోసా కేంద్రం ద్వారా అవసరమైన సహాయం, మానసిక ధైర్యం అందేలా చూడాలని సూచించారు. అలాగే పాఠశాల స్థాయిలోనే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు యుడైస్ (%ఖణ×ూజు%) సమాచారం ఆధారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య, కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు స్థితిగతులపై సమగ్ర నివేదికలు అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేలా నైపుణ్యాభివ ృద్ధి శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని, వాటిపై క్షేత్రస్థాయిలో కమిటీల ద్వారా యువతకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో జనవరి 18, 19 తేదీల్లో కమిటీ సభ్యులను హైదరాబాద్ శిక్షణ కేంద్రాలు, పాల్వంచలోని చరిత ఆర్గానిక్ ఫారం, పట్టుపురుగుల పరిశ్రమ, లోతువాగులోని సమీకృత వ్యవసాయం, మోరంపల్లి బంజర మోడల్ ఫామ్ హౌస్, మిట్టగూడెం చేపల పెంపకం యూనిట్‌లకు అధ్యయన సందర్శనకు తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో చట్టపరమైన అన్ని నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. బాధితుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, కేసుల విచారణలో ఎలాంటి అలసత్వం వహించబోమన్నారు. బాధితులు న్యాయం పొందే వరకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైతే ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివ ృద్ధి శాఖ అధికారి శ్రీలత, సూపర్డెంట్ హనుమంతరావు, సీనియర్ సహాయకులు ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అండ్ మహా ఎడిటింగ్ కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీబాయి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రూప్ల తండాలో అగ్నిప్రమాదం కరెంట్ షాక్‌తో పూర్తిగా దగ్ధమైన ఇల్లు




**చర్చ, సుజాతనగర్** కొత్తగూడెం కేంద్రంలో సుజాతనగర్ మండలం రూప్ల తండాలో జరిగిన అగ్నిప్రమాదం ఓ నిరుపేద కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణం కొనసాగుతున్న క్రమంలో తాత్కాలికంగా ముందు భాగంలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో కరెంట్ షాక్ కారణంగా గ్యాస్ అంటుకుని మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో షెడ్డులో ఉంచిన ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, ఇంటి నిర్మాణం కోసం సంవత్సరాల కష్టంతో దాచుకున్న రెండు లక్షల రూపాయల నగదు, బంగారు ఆభరణాలు, బట్టలు సహా కుటుంబానికి చెందిన అన్ని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి .రైతు బజార్లో కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న భూక్యా లాల్ రోజువారీ మాదిరిగానే ఉపాధి నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మంటలను అదుపు చేయడం సాధ్యపడకపోయింది. ఒక్క క్షణంలో సంవత్స రాల కష్టం బూడిద కావడంతో బాధిత కుటుంబం దిక్కుతోచని స్థితిలో మిగిలింది. విషయం తెలుసు కున్న గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# భారీగా నిషేధిత గంజాయిని పట్టుకున్న భద్రాద్రి జిల్లా పోలీసులు మరియు ఆర్ఎన్సిసి ఖమ్మం( తెలంగాణా ఈగల్ ఫోర్సు)

**- వాహన తనిఖీలలో కోటి యాభై లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిని స్వాదీనం చేసుకున్న పోలీసులు**






**చర్చ, దమ్మపేట**

బుధవారం అనగా 24.12.2025 ఉదయము 10.00 గంటలకు విశ్వసనీయ సమాచారం మేరకు దమ్మపేట పోలీసులు మరియు తెలంగాణ ఈగల్ టీం %=చీజజ% ఖమ్మం సంయుక్తముగా దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చుతాపురం క్రాస్ రోడ్ లో నిర్వహించిన వాహన తనిఖీలలో రాజముండ్రి వైపు నుంచి సతుపల్లి వైపుకు వెళ్తున్న టాటా మోటార్ గూడ్స్ కంటైనర్ బేరింగ్ నెంబర్ %ఛీ 73ూణ% 9515 లారీ మరియు మారుతి సుజుకి ఏర్టిగా కారు బేరింగ్ నెంబర్ %వీప 14 జుజ% 5834, ఇట్టి కారుకు ఒక నకిలీ నెంబర్ ప్లేట్ : %ుూ 14 జుజ% 5834 ను ఆపి తనిఖీ చేయగా మొత్తం 152 గంజాయి పాకెట్ల (ఒక్కొక్కటి సుమారు 2 కిలోల బరువు ) మొత్తం నికర బరువు 304 కేజి ల గా వున్నది. దాని విలువ సుమారుగా కోటి యాభై రెండు లక్షలు (.1,52,00,000/-) వున్న ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. ఇట్టి గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకోవడమైనది. కంటైనర్ లో ఉన్న ఇద్దరు వ్యక్తులను మరియు ఎస్కార్ట్ వెహికల్ కార్ లో వున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగింది. కంటైనర్ క్రింది భాగంలో అనుమానం రాకుండా ఒక ప్రత్యేకమైన అర తయారు చేసి అందులో ఇట్టి గంజాయిని ప్యాకెట్ల రూపంలో దాచి పెట్టి ఒరిస్సా రాష్ట్రం లో బానందులి గ్రామము నందు సాదు గురుజి %తీ/శీ% చిత్రకొండ , ఒరిస్సా వద్ద కొనుగోలు చేసి సదరు నిషేధిత గంజాయిని లోడ్ చేసుకొని కారులో రాజముండ్రి వరకు తరలించి అక్కడ కంటైనర్ లో ప్రత్యేకమైన ( సీక్రేట్ ఛాంబర్ ) అర లో దాచి పెట్టి రాజముండ్రి, అశ్వారావుపేట, సతుపల్లి, వి. యమ. బంజర,విజయవాడ మీదుగా గంజాయి స్మగ్లర్ అయిన చెన్నై కు చెందిన విక్రమ్ వద్దకు కు తరలిస్తున్నట్లు సదరు వ్యక్తులు విచారణలో ఒప్పుకున్నారు. ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన,కొనుగోలు చేసిన వ్యక్తులు మరియు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన కంటైనర్, కారు ను మరియు అయిదు మొబైల్ ఫోన్లను మరియు వారి వద్ద వున్న నగదు 4500/- కూడా సీజ్ చేయడం జరిగినది.క్రైమ్ నెంబర్.326/2025 అండర్ సెక్షన్ : 8(%జ) తీ/ష 20(ఎ)), 27(), 29 శీట చీణూూ ూజు శీట% పిఎస్ దమ్మపేటనేరము జరిగిన ప్రదేశము : అచ్చుతాపురం గ్రామ క్రాస్ రోడ్ వద్ద, దమ్మపేట మండలము నేరము జరిగిన తేదీ మరియి సమయము: తేదీ.24-12-2025 న ఉదయం 10.00 గం.ల కు ఫిర్యాది : . సాయి కిషోర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, దమ్మపేట, మరియు సిబ్బంది గంజాయి తరలించడానికి ఉపయోగించిన వాహనం :టాటా మోటార్ గూడ్స్ కంటైనర్ బేరింగ్ నెంబర్ 73 9515 లారీ కంటైనర్ లో సీక్రెట్ ఛాంబర్ ని తయారు చేసి గంజాయి ని దాచిపెట్టి తరలిస్తున్నారు. గంజాయి తరలించడానికి ఉపయోగించిన ఎస్కార్ట్ వాహనం : మారుతి సుజుకి ఏర్టిగా కారు బేరింగ్ నెంబర్ 14 5834, ఇట్టి కారుకు ఒక ఫేక్ నెంబర్ ప్లేట్ 14 5834 ను ఫిక్స్ చేసినాడు ,అసలు నెంబర్ ప్లేట్ %వీప 14 జుజ 5834గంజాయి తరలించడానికి ఉపయోగించిన సెల్ ఫోన్ లు/ ఐడి కార్డ్ : 5 సెల్ ఫోన్ లు.పోలీసు తనిఖీ లలో పట్టుబడిన గజాయి : మొత్తం 152 గంజాయి పాకెట్ల (ఒక్కొక్కటి సుమారు 2 కిలోల బరువు ) మొత్తం నికర బరువు 304 కేజి ల గా వున్నది. దాని విలువ సుమారుగా ఒక కోటి యాభై రెండు లక్షలు (.1,52,00,000/-) (1 కేజీ 50,000)లుగా ఉంది.

పట్టుబడిన నిందితులు: నలుగురు 1)ల ఏమలయ్య తండ్రి .సన్నీ బాబు, వయస్సు . 29 సంవత్సరాలు, కులము కోదు, వ ృత్తి . కూలి. కుడుములు వీడి , కోరుకొండ పోస్ట్, బలపం, చింతపల్లి , విశాకపట్నం , ఆంధ్రప్రదేశ్ (ట్రాన్స్‌పోర్టర్) 2) అర్జున్ బి. తండ్రి బాస్కర్, వయస్సు 25 సంవత్సరాలు, కులం అధిద్రవిడ, వ ృత్తి డ్రైవరు, కాయల మేడు , పెరియా ఓబుళాపురం, పోస్ట్, పెరియబులాపురం, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు. (ట్రాన్స్‌పోర్టర్)3) షణ్ముగం ఎం. తండ్రి మురుగేశన్, వయస్సు 28 సంవత్సరాలు, కులము ద్రవిడ, వ ృత్తి. స్టూడెంట్ %తీ/శీ% కాయలర్మేడు, చిన్నఓబులాపురం, పేర్లఓబులాపురం, తిరువళ్లూర్ జిల్లా, తమిళనాడు(ట్రాన్స్‌పోర్టర్) 4) దేవాకర్ తండ్రి విరాజ్ , వయస్సు 19 సంవత్సరాలు, కులము అధిద్రవిడ, వ ృత్తి. స్టూడెంట్ %తీ/శీ% పొందవక్కం, పల్లవడ, తిరువళ్లూర్ , తమిళనాడు (ట్రాన్స్‌పోర్టర్) పరారీ లో ఉన్న నిందితులు : నలుగురు

1) విక్రమ్ వయస్సు 35 సంవత్సరాలు %తీ/శీ% రెడ్ హీల్స్ , చెన్నై, తమిళనాడు (రిసీవర్ )

2) సాదు గురుజి, వయస్సు 60 సంవత్సరాలు చిత్రకొండ , ఒరిస్సా ( సప్లయర్ )3)జె. సుబ్రమణ్యం తండ్రి రఘు రామయ్య , వ ృత్తి లారీ ఓనర్ కురుమరియమ్మన్ , కోలి స్ట్రీట్ , ఆట్టంతంగల్ పొన్నేరి, తిరుయాల్లూరు , తమిళనాడు (కంటైనర్ వెహికిల్ ఓనర్) 4)వికాశ్ అంకుష్ తంగేడి, తండ్రి అంకుష్ తంగేడి, లోన్వాడి, సిల్లోడ్ తాలూకా, మహారాష్ట్ర (ఏర్టీగా కారు ఓనర్) బుధవారం పట్టుబడిన నలుగురు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరుగుతుంది. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్ఐ దమ్మపేట సాయి కిషోర్ రెడ్డి మరియు తెలంగాణ ఈగల్ టీం ఆర్ఎన్ సీసీ ఖమ్మం మరియు సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు

# విద్య వైద్యం వ్యవసాయం కు ప్రథమ ప్రాధాన్యత మంత్రి పొన్నం హామీ

**హుస్నాబాద్ లో విద్య, వైద్యం వ్యవసాయం కు ప్రథమ ప్రాధాన్యత.**
**పాల ఉత్పత్తిలో,పశు సంపదలో హుస్నాబాద్ అగ్రగామిగా ఉండాలి**
**నియోజకవర్గంలో మరిన్ని కోపరేటివ్ సొసైటీ లు ఏర్పాటు**



**చర్చ:- హుస్నాబాద్:**

నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు ,పాఠశాల మౌలిక వసతులపై జనవరి 15 లోపు నివేదిక ఇవ్వండి.

రాత్రి సమయాల్లో స్కూల్ ప్రహరీ లోకి ప్రవేశించి మద్యం సేవిస్తే రౌడీషీట్ ఓపెన్ చేయాలి. అకాడమిక్ ఇయర్ ప్రారంభం అయ్యేలోపు నియోజకవర్గంలో అన్ని పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాంనియోజకవర్గ అభివ ృద్ధిపై జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్య , వైద్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన కు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నామని అందులో భాగంగానే హుస్నాబాద్ కు శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో పాటు గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హుస్నాబాద్ అభివ ృద్ధి పై మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. హుస్నాబాద్ లోని ఏడు మండలాలకు ఏడు మెడికల్ కాలేజీల ద్వారా సంక్రాంతి లోపు మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండలంలోని ప్రతి పౌరుడు ,ప్రతి పాఠశాల విద్యార్థికి హెల్త్ క్యాంప్ లు పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లు ,సబ్ సెంటర్ ల పరిధిలో దీర్ఘ కాలికంగా చికిత్స పొందుతున్న వారి వివరాలు సేకరించి హైదరాబాద్ లో నాణ్యమైన చికిత్స అందిస్తామని తెలిపారు. గ్రామాల్లో వైరల్ ఫీవర్స్ రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలో తర్వాలో బసవతారకం , ఎంఎన్జె కాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో త్వరలో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల్లో అధికారులు వివో లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి స్టీల్ బ్యాంక్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలో 540 హోటల్స్ కి 100 చొప్పున చాయ్ గ్లాస్ లు పంపిణీ చేశామని ఎక్కడ ప్లాస్టిక్ గ్లాస్ ల వినియోగం ఉండరాదని తెలిపారు. యాసంగి పంటలకు సంబంధించి వేసే పంటలు , ఎరువుల లభ్యత పై ఎక్కడ లోటు లేకుండా ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత నర్మేట లో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం తో పాటు మూడు రోజుల పాటు రైతు మేళా జరుగుతుందని ఒక్కో రైతు వేదిక నుండి 1000 మంది రైతులను తీసుకురావాలని ఆదేశించారు. హుస్నాబాద్ గ్రామీణ ప్రాంత నియోజకవర్గంగా ఇక్కడ పశుసంపద అధికంగా ఉందని పాల ఉత్పత్తిలో ఈ ప్రాంతాన్ని అగ్రగామిగా ఉంచాలని సూచించారు. యాసంగి వరి నారు కుళ్ళకుండా జింక్ చల్లడంతో పాటు నారు మడిలో ఉదయం చల్లటి నీరు తొలగించి వేడి నీరు పెట్టాలని సూచించారు. రైతులు వరి నాట్లు త్వరగా వేసేలా ఆవాహన కల్పించాలని ఏప్రిల్ కోతల సమయం సాగు నీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వెల్లడించారు. ఎఫ్సిఐ ,సింగిల్ విండో ద్వారా గోదాములు ఏర్పాటు చేస్తామని ఇప్పటికే మూడు మండలాలకు గిడ్డంగుల సంస్థ నుండి 10 వేల మెట్రిక్ టన్నుల గోదాం లు మంజూరైనట్లు తెలిపారు. ఎక్కడెక్కడైతే ఖాళీ భూములున్నాయో అక్కడ ఆయిల్ ఫామ్ వేసేలా చొరవ తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో మరిన్ని కోపరేటివ్ సొసైటీ లు ఏర్పాటు చేస్తామని ఇప్పటికే ఇందుర్తి ,సైదాపూర్ మండలంలో ఒకటి , అక్కన్నపేట , రామవరం సొసైటీ లు వచ్చాయని పేర్కొన్నారు. రైతు వేదికలకు ఉచిత కరెంట్ వచ్చేలా ప్రభుత్వం తో ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. రైతు వేదికల పారిశుద్ధ నిర్వహణ గ్రామపంచాయతీ సిబ్బంది చూసేలా కార్యచరణ రూపొందిస్తామన్నారు. రైతు వేదికల నుండి రైతులకు నిరంతర అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అవసరమైతే వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ జానయ్య ఆధ్వర్యంలో మరింత శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ఎక్కడ విద్యుత్ తీగలు వేలాడకుండా అదనపు పోల్స్ ఏర్పాటు చేయాలని ,అదనపు ట్రాన్స్ ఫార్మర్ ,ఓవర్ లోడ్ అయ్యే ప్రాంతాలపై జనవరి 15 లోపు నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నియోజకవర్గం లో ప్రతి పాఠశాల శుభ్రంగా ఉండాలని తెలిపారు. అక్కడ మీకు క్లియర్ ప్రారంభమయ్యేలోపు ప్రతి పాఠశాల భవనానికి పెయింట్స్ వేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్కూల్స్ పరిసరాల్లో ఈజీఎస్ కింద బుష్ క్లియరెన్స్ చేయాలని సూచించారు. స్కూల్స్ లో రాత్రి పూట ప్రహరీ దాటి ఎవరైనా లోపలికి ప్రవేశించి మద్యం సేవిస్తే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని ముగ్గురు కమిషనరేట్ల పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతి స్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

సమీక్షా సమావేశంలో సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి ,వైస్ చైర్మన్ బంక చందు,శివయ్య, మెడికల్ ఆఫీసర్లు, ఏఈ విద్యుత్ఎంపిఓ వ్యవసాయ శాఖఎంఈవో విద్యాశాఖఅధికారులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులను కాపాడాలి

**: అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.**




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం**

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్‌ను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మరియు మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలు లో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ మరియు వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్జ్యూమర్ సెయింట్ ఇనార్మేషన్ రైడ్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కిసాన్ గ్రామీణ మేళా ప్రారంభం











**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో మాజీ గవర్నర్ మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ప్రారంభించారు. కిసాన్ గ్రామీణ మేళా ప్రారంబించడంతో పాటు అనేక యంత్రాలు, సీడ్స్, డైరీ, ఆర్గానిక్ స్టోర్స్ ను సందర్శించారు.రైతులు సంఘటితంగా మారాలని, సంఘటిత మార్పు ద్వారానే వారి ఉత్పత్తులను వారు వస్తు మార్పిడి చేసి అధిక ధరలకు అమ్ముకునే అవకాశం ఉంటుందని దత్తాత్రేయ తెలిపారు. రైతులు తమ భూముల భూసార పరీక్ష చేసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడటం వలన అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందన్నారు. కొత్త కొత్త ఆవిష్కరణ రైతులు అందుబాటులో తీసుకురావాలని, అధిక ఉత్పత్తి సాధించే వంగడాలను సాగు చేసుకోవడం వల్ల రైతులు అధిక లాభాలు గడిచే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రజలు ఇప్పటికీ చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని దాని కారణంగానే పట్టణీకరణ, నగరీకరణ పెరుగుతుందన్నారు. గ్రామాలు కూడా స్వావలంబన కేంద్రాలుగా మారాలని అప్పుడే దేశ ఆర్థిక స్థితి కూడా మెరుగవుతుందని తెలిపారు.కిసాన్ జాగరణ అధ్యక్షులు ఈ కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకులు పోల్సాని సుగుణాకర్ రావు గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందన్నారు. అభివ ృద్ధి ఫలాలు గ్రామ ప్రజలకు అందటం లేదని, దాని మూలంగా యువత వ్యవసాయ రంగం వైపు, చేతివ ృత్తుల పైపు మరలకుండా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల వైపు నగరాలకు వలసలు వెళ్తున్నారని ఈ పరిణామం రాబోయే రోజుల్లో దుష్పరిణామాలకు దారితీస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజికపరంగానే కాక, రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి, చైతన్యపరచటకు కిసాన్ జాగారణ 2022, 23లో ఈ సంవత్సరంలో కూడా కిసాన్ గ్రామీణ మేళాలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. నూతన శాస్త్ర సాంకేతిక అభివ ృద్ధిని, అధిక ఉత్పత్తి చేసే విత్తనాలు, నూతన పద్ధతులు ద్వారా అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని, ఆ అధిక పంటలు పండించుకునేందుకు రైతులను చైతన్యపరిచే లక్ష్యయమే కిసాన్ గ్రామీణ మేళా అని తెలిపారు. గ్రామీణ ప్రజలు ముఖ్యంగా యువకులు వ్యవసాయం పట్ల ఆసక్తి చూపటం లేదని దానివల్ల వ్యవసాయ రంగము తీవ్రంగా నష్టపోతుందని అవేదన వ్యక్తం చేశారు. యువత కూడా వ్యవసాయ రంగం వైపు ఆకర్షితులను చేయడమే ఈ కిసాన్ గ్రామీణ మేళా లక్ష్యం అని తెలిపారు. గ్రామీణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కొరకు కిసాన్ గ్రామీణ మేళా నిర్వహించడం ఎంతో అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ, మేజర్ డాక్టర్ రాజేశ్వర రావు అన్నారు. వ్యవసాయాన్ని కూడా లాభదాయకంగా మార్చాలనే ప్రయత్నమే ఈ కిసాన్ గ్రామీణ మేళా అని, ఇలాంటి గ్రామీణ మేళాలు, రైతులను చైతన్య పరిచే కార్యక్రమాలు మరిన్ని జరపవలసిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక ృషా?రెడ్డి అన్నారు. కరీంనగర్ డైరీ 12000 సభ్యత్వంతో ప్రారంభమై ఈరోజు లక్షకు పైగా సభ్యులతో తెలంగాణలోనే అత్యధిక పాలు, పాల ఉత్పత్తులు వ్యాపారం చేస్తే సంస్థగా ఎదిగిందని కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు తెలిపారు. రైతులను మరియు పశు పోషణను ప్రోత్సహించాలని కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నారని, చేపల పెంపకం గొర్రెల పెంపకం, డైరీ రైతులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు, ఎంపీఓ అధ్యక్షులు, పిఎసిఎస్ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

# రూప్ల తండాలో అగ్నిప్రమాదం కరెంట్ షాక్‌తో పూర్తిగా దగ్ధమైన ఇల్లు



కొత్తగూడెం కేంద్రంలో సుజాతనగర్ మండలం రూప్ల తండాలో జరిగిన అగ్నిప్రమాదం ఓ నిరుపేద కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణం కొనసాగుతున్న క్రమంలో తాత్కాలికంగా ముందు భాగంలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో కరెంట్ షాక్ కారణంగా గ్యాస్ అంటుకుని మంటలు చెలరేగాయి.ఈ ఘటనలో షెడ్డులో ఉంచిన ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, ఇంటి నిర్మాణం కోసం సంవత్సరాల కష్టంతో దాచుకున్న రెండు లక్షల రూపాయల నగదు, బంగారు ఆభరణాలు, బట్టలు సహా కుటుంబానికి చెందిన అన్ని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.రైతు బజార్లో కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న భూక్యా లాల్ రోజువారీ మాదిరిగానే ఉపాధి నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మంటలను అదుపు చేయడం సాధ్యపడకపోయింది.ఒక్క క్షణంలో సంవత్స రాల కష్టం బూడిద కావడంతో బాధిత కుటుంబం దిక్కుతోచని స్థితిలో మిగిలింది. విషయం తెలుసు కున్న గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జాతీయ వినియోగదారుల దినోత్సవం వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్.



**చర్చ , పెద్దపల్లి :** వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందరరేగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమీక ృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పకుండా రసీదు తీసుకోవాలని సూచించారు. మార్కెట్లో ఎటువంటి వస్తువు కొన్న అప్రమత్తంగా ఉండాలన్నారు. తమకు ఎదురైన సమస్యలను వినియోగదారుల ఫోరం ద ృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు.మనం చెల్లించిన మొత్తానికి నాణ్యమైన వస్తువులను పొందడం వినియోగదారుల హక్కు అని పేర్కొన్నారు. వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్ట పోకుండా ఉంటామన్నారు.వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు యొక్క నాణ్యతను పరిశీలించాలన్నారు. ప్రకటనలకు ఆకర్షితులై మోసపోకూడదని అన్నారు. తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మోసపోయిన సందరరేలో అట్టి వస్తువు, సేవలపై వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం పరిష్కారం పొందవచ్చని తెలిపారు. మోసం జరిగిందని నిర్ధారణకు వచ్చినప్పుడు జిల్లా కేంద్రంలో ఉండే వినియోగదారుల ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సంవత్సరం ఏర్పాటుచేసిన డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని, వినియోగదారుల న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జాతీయ వినియోగదారుల ఫోరం అధ్యక్షులు కే ప్రకాష్, ంష్ట్ర ప్రధాన కార్యదర్శి చేతన సోనీ, పౌర సరఫరాల శాఖ అధికారి కే. శ్రీనాథ్ , స్టేట్ లీగల్ సెల్ అధ్యక్షులు వరలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.ు

# చంద్రపూర్ మహంకాళి దేవాలయంలో మహా చండి యాగం

**తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కరా?టక, ఒడిస్సా నుంచి భారీగా భక్తులు పాల్గొనే అవకాశం**

**ఆలయానికి వచ్చే భక్తులకు పూర్తి సౌకర్యాలు ఏర్పాటు అలయ కమిటి వెల్లడి.**



**చర్చ,బెల్లంపల్లి :** తెలంగాణ సరిహద్దులో ఉన్న మహారాష్ట్రలోని చంద్రపూర్ పట్టణంలోని మహంకాళి దేవాలయంలో ఈ నెల 29 నుంచి జనవరి 3వ తేదీ వరకు జంతు బలుల నిషేధం విధిస్తున్నట్లు మహంకాళి దేవాలయ కమిటీ చైర్మన్ సునీల్ నాందేవ్ మహాకాళి తెలిపారు. ఆ తేదీల్లో దేవాలయంలో మహా చండీయాగం నిర్వహిస్తున్నా మన్నారు. ఈ నేపథ్యంలోనే చండీయా గానికి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కరా?టక ఒడిస్సా నుంచి భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తారని చెప్పారు. భక్తులకు ఎలాంటి అవసాకార్యం కలగకుండా ఉండాలని అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ మేరకు చండీయాగం జరుగుతున్న రోజుల్లో ఎలాంటి బలులు ఇవ్వరాదని స్పష్టం చేశారు. అదే సమయంలో ఆలయం పరిసర ప్రాంతాల్లో మాంసాహారం వంటలు రాదని తినరాదన్నారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని వెల్లడించారు. డిసెంబర్ 29 నుంచి జనవరి 3 వ తేదీ వరకు ఈ సూచన ఖచ్చితంగా పాటించాలని భక్తులకు మరోమారు విజ్ఞప్తి చేశారు

# కొత్తగూడెం రైతు బజారు వ్యాపారి ఇంట్లో అగ్నిప్రమాదం

**- రూ.5.50 లక్షల నగదు, బంగారం%--%వెండి దగ్ధం**






**చర్చ సుజాతనగర్:**
కొత్తగూడెం రైతు బజారులో కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ కుటుంబాన్ని అగ్నిప్రమాదం తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చివరి దశలో ఉండటంతో మిగిలిన పనులు పూర్తి చేయించేందుకు చీటీ పాడి తెచ్చుకున్న అక్షరాలా రూ.5 లక్షల 50 వేల నగదును ఇంట్లో భద్రపరిచారు. అదేవిధంగా అర తులం బంగారం, 10 తులాల వెండితో పాటు ఇతర విలువైన వస్తువులను కూడా ఇంట్లోనే ఉంచి తాళం వేసి వ్యాపార నిమిత్తం కొత్తగూడెంకు వెళ్లారు.ఇల్లు నిర్మాణంలో ఉండటంతో ఇంటి ముందు భాగంలో రేకులతో తాత్కాలిక షెడ్ ఏర్పాటు చేసి అందులో సామానంతా భద్రపరిచారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల మధ్యలో ఇంటి నుంచి భారీగా మంటలు ఎగసిపడుతున్నట్లు గమనించిన స్థానికులు బాధిత కుటుంబానికి సమాచారం అందించారు.కుటుంబ సభ్యులు అక్కడికి చేరేసరికి అప్పటికే ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతై దగ్ధమైంది. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎవరూ దగ్గరికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా కట్టుబట్టలు తప్ప ఇంట్లో ఉన్న నగదు, బంగారం, వెండి సహా మొత్తం సామానంతా కాలిపోయింది.

ఈ ఘటనతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ముఖ్యంగా రైతు బజారులో వ్యాపారం చేసే ఆ మహిళ ఇంటికి చేరుకునే సరికి “కట్టుబట్టలే మిగిలాయి” అంటూ బోరున విలపించినట్లు స్థానికులు తెలిపారు.
ఇదిలా ఉండగా, ఈ అగ్నిప్రమాదంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నిజంగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయా..?లేదా చీటీ నగదు విషయం తెలిసి ఎవరైనా దొంగతనం చేసి నిప్పంటించారా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అగ్నిప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కొత్తగూడెంలో ఇళ్లలోకి చొరబడిన సర్పాలు

**- ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ బృందం సురక్షిత పట్టివేతలిలి**





**చర్చబీ భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి సర్పాలు ప్రవేశించి కలకలం సృష్టించాయి. ఈ విషయమై బాధితులు ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ హెల్ప్ లైన్‌కు సమాచారం అందించగా, ఫోన్ ద్వారా ముందుగా తగిన సూచనలు ఇచ్చిన రెస్క్యూ బృందం వెంటనే సంఘటనా స్థలాలకు చేరుకుంది.ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ బృందం అత్యంత నైపుణ్యంతో సర్పాలను సురక్షితంగా బంధించింది. అనంతరం బుధవారం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో మూర్తి సమక్షంలో పట్టుకున్న పాముల వివరాలను నమోదు చేసి, అటవీ నిబంధనల మేరకు వాటిని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్‌తో పాటు రెస్క్యూ ట్రైనీ సభ్యుడు శ్రీకాంత్ (చోటు) పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ,"పాములు ఇళ్లలోకి ప్రవేశించినప్పుడు భయాందోళనకు లోనవకుండా వాటిని గమనిస్తూ వెంటనే సమాచారం ఇవ్వాలి. ఈ కాలంలో రాత్రివేళ మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చు" అని సూచించారు.

## సత్తుపల్లి సింగరేణి జిఎం కార్యాలయంలో సింగరేణి దినోత్సవం

**- జెండాను ఎగరవేసిన జిఎం చింతల శ్రీనివాస్.**





**చర్చ, సత్తుపల్లి:** సింగరేణి దినోత్సవం 23-12- 2005 ను పురస్కరించుకొని ఉదయం సింగరేణి జిఎం ఆఫీస్ ప్రాంగణంలో జెండాను ఎగరవేశారు జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్. సాయంత్రం సింగరేణి వేడుకలను పి వి ఎన్ ఆర్ సెంటనరీ కాలనీ సత్తుపల్లిలో సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు ఆయన సతీమణి విజయలక్ష్మి, జనరల్ మేనేజర్ సత్తుపల్లి చింతల శ్రీనివాస్, సేవా ప్రెసిడెంట్ చింతల లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ వేడుకల సందర్భంగా సింగరేణి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులందరికీ సింగరేణి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సత్తుపల్లి ఏరియాలో ఎన్నుకోబడిన ఉత్తమ అధికారులుగా బోనగిరి నరేష్ డిప్యూటీ సూపరింటెండెంట్ సర్వే ఆఫీసర్ జేవిఆర్ఓసి, వల్లమల్ల బాబు అడిషనల్ మేనేజర్ కిష్టారం ఓసి , ఉత్తమ ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులుగా తన్నీరు సత్యనారాయణ ఈపి ఫిట్టర్ కం మెకానిక్ దేవరపు ప్రసాద్ జనరల్ అసిస్టెంట్, కంచ శ్రీనివాస్ ఈపి ఆపరేటర్ జేవిఆర్ఓసి వీరిని ఈ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులకు, కాలనీ ఉద్యోగుల గృహిణులకు మరియు ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు మరియు కల్చరల్ ప్రోగ్రాంలో పాల్గొన్న వారందరికీ మెమెంటోలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సత్తుపల్లి చింతల శ్రీనివాస్, ఎస్ ఓ టు జిఎం బొల్లం శ్రీనివాస్, జేవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ఏఎల్ఎస్వి సునీల్ వర్మ, ఏరియా ఇంజనీర్ కె. సోమశేఖర రావు, ఏజీఎం (పీఇఆర్) జి.వి. మోహన్ రావు, ప్రెసిడెంట్ సీఎం ఓ ఏ ఐ కొత్తగూడెం ఏరియా ఎంవి నరసింహారావు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్,ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాఖ్, ఎస్ఓఎం జెవిఆర్ఓసి బి.వెంకటేశ్వరరావు మరియు ఎస్ఓఎం కిష్టారం ఓసి ఎం.బి. రామకృష?, ఇతర అధికారులు కార్మిక సంఘాల నాయకులు వెలేరే ఆఫీసర్లు దారా కావ్య మరియు కె. శ్రీనివాస్ మరియు సింగరేణి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ధాన్యం కొనుగోలు కమీషన్ చెక్కుల పంపిణీ

**- రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు పంపిణీ**



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు కమీషన్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పంపిణీ చేశారు.
జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2023-24 సీజన్ లో ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా 30 శాతం కమీషన్ రూ. 1,90,73,487, రబీ సీజన్లో 2023- 24 లో 2,62,446 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 100 శాతం కమిషన్ రూ. 7,86,91,920 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పంపిణీ చేశారు. మొత్తం రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామకృష?, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీసీఎంఎస్ ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు

**స్కానింగ్ సెంటర్లపై డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత ఆకస్మిక తనిఖీలు..**
**లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఐదేళ్ల జైలు, రూ.50 వేల జరిమానా...**
**నిబంధనలు అతిక్రమిస్తే సెంటర్ల సీజ్:అధికారుల హెచ్చరిక...**





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కానింగ్ సెంటర్లపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని పలు స్కానింగ్ సెంటర్లలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సెంటర్లలోని రికార్డులు, మిషన్ల రిజిస్ట్రేషన్ వివరాలను ఆమె క్షుణ?ంగా పరిశీలించారు. స్కానింగ్ సెంటర్లలో ప్రతి రోగికి సంబంధించిన 'ఫామ్-ఎఫ్' వివరాలను విధిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. రేడియాలజిస్ట్‌ల వివరాలు, స్కానింగ్ మిషన్ల సామర్థ్యం తదితర అంశాలు పీసీపీఎన్‌డీటీ సర్టిఫికెట్‌లో ఉన్న వివరాలతో సరిపోలాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ లేని మిషన్లను వినియోగించినా, అర్హత లేని వారితో స్కానింగ్ చేయించినా సెంటర్ల అనుమతులను రద్దు చేస్తామని హెచ్చరించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని తెలిపే బోర్డులను ప్రతి సెంటర్‌లో ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని డీఎంహెచ్ఓ సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం సామాజిక నేరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానా విధిస్తామని ఆమె తెలిపారు. సరైన వివరాలు నమోదు చేయని యాజమాన్యాలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## ఎమ్మెల్యే చోరవతోనే తాత్కాలిక షెడ్లు ఏర్పాటు.




**చర్చ,గోదావరిఖని** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ చొరవతో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసుకున్నట్లు చిరు వ్యాపారస్తులు పేర్కొన్నారు.. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిరువ్యాపారస్తులు మాట్లాడుతూ గోదావరిఖని చౌరస్తాలో సింగరేణి కాంప్లెక్స్ ను సింగరేణి యజమాన్యం తొలగించిన సమయంలో అద్దెకు ఉన్న మేమంతా రామగుండం ఎమ్మెల్యే , సింగరేణి ఆర్జి వన్ జిఎం ని కలిసి షెడ్లు తొలగించడం వలన ఉపాధి కోల్పోతామని వేడుకున్నట్లు పేర్కొన్నారు. మా అభ్యర్థన మేరకు తాత్కాలికంగా ఎదురుగా ఉన్న సింగరేణి స్థలంలో షెడ్లు వేసుకోవడానికి అనుమతి ఇచ్చారని, ఇందుకోసం ఎమ్మెల్యే ఎంతో చొరవ చూపారన్నారు. అలాగే చౌరస్తాలో మరోవైపు ఉన్న దుకాణాలను సైతం తొలగించి నేపథ్యంలో కూడా వ్యాపారులమైన మా అభ్యర్థన మేరకు మాకు తాత్కాలికంగా షెడ్లు వేసుకోవడానికి ఎమ్మెల్యే చొరవ చూపారని తెలిపారు. గోదావరిఖనిలో జరుగుతున్న చాలా రోడ్ల విస్తరణలో, అలాగే చాలా చిరు వ్యాపారులకు తాత్కాలికంగా షెడ్లు వేసుకోవడానికి అనుమతి ఇచ్చారన్నారు. నూతన షాపుల నిర్మాణం పూర్తి అయిన తర్వాత అందులో అదే గదులను కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

## వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం

**- రాష్ట్రంలో మొదటిసారిగా జిల్లాలో డెంటల్ ఎగ్జామినేషన్**
**- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి**
**- సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి**
**- పలు ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరుగుతుండటంపై వైద్యాధికారులకు ప్రశంస**
**- వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**








**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వం అందించే మందుల కోసం రాష్ట్రంలోనే మన జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య పెరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఇందుకు సిబ్బందిని అభినందించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒక్కో పీహెచ్‌సీ వారీగా సాధించిన ప్రగతి, పీహెచ్‌సీ వారీగా కాన్పులు తదితర వివరాలపై సమీక్షించారు. ప్రసవాలు, ఆరోగ్య మహిళ, ఎన్ఆర్సి, ఆర్బిఎస్కే,108సేవలు, ఆరోగ్యశ్రీ, ఐ, డెంటల్ ఎగ్జామినేషన్, లెప్రసీ సర్వే, టీబీ, ఇమ్యునైజేషన్ క్యాలెండర్, బూస్టర్ డోస్, గర్భిణీల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయడంపై చర్చించారు. కనీసం 80శాతం డెలివరీలు ప్రభుత్వ దవాఖానల్లోనే జరిగేలా చూడాలని, గర్భిణీలకు ప్రభుత్వ వైద్యసేవలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు అయ్యేవరకు ఆరోగ్య పరిరక్షణపై ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఆర్ బి ఎస్ కే పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన సంఖ్యలో విద్యార్థులకు స్క్రీనింగ్ చేయాలని, పనితీరు మెరుగుపర్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గర్భిణీకి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, గర్భిణీల్లో రక్తహీనత లేకుండా చూడాలన్నారు. నాణ్యమైన సేవలందిస్తూ ప్రభుత్వ దవాఖాన పనితీరు పట్ల ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచాలని తెలిపారు. పలు ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరుగుతుండటంపై వైద్యాధికారులను ప్రశంసించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ మందుల కొరత రాకుండా చూడాలన్నారు .రాష్ట్రంలోనే మొదటిసారి జిల్లాలో డెంటల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తున్నామని పాఠశాలల్లో, పంచాయితీలల్లో వైద్య శిబిరాలు నిర్వహించి పరీక్షలు చేయాలన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉన్న అంబులెన్సును డ్రైవర్లు లేరనే కారణంతో ఖాళీగా ఉంచొద్దని.. అవసరమైన సిబ్బంది ఉన్నచోట సర్దుబాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిక్షయ్ పోర్టల్ లో టీబీ వ్యాధిగ్రస్తుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. వారికి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించాలన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు.



**చర్చ,అంతర్గాం:** టిటిఎస్ అంతర్గాం గ్రామపం చాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ రవి కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు వరం,జైకుమార్,దాస్, ప్రసన్నకుమార్, ఇషాక్ ,ఎంపీడీఓ తిరుపతి గారు ,డిప్యూటీ ఎం పీడీఓ కరా?కర్ ఎంపీవో వేణు గారు ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**చర్చ,సుల్తానాబాద్:** పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి అంతటి రాజలింగు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ సందర్భంగా మంత్రి రాజలింగు గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.
రాజలింగు గౌడ్ సమాజంలో మంచి పేరు, గౌరవం సంపాదించుకున్న వ్యక్తి అని మంత్రి పేర్కొన్నారు. వారి మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓల్డ్ ఈజ్ గోల్డ్, నాట్ రోల్డ్ గోల్డ్ ప్లీజ్!



ప్రతి వ్యక్తి జీవితంలో శైశవ, బాల్య, యవ్వన, వయోజన మరియు వ ృద్ధాప్య లనే దశలుంటాయి. ఏ దశకు ఉండే విధులు, బాధ్యతలు, స్పెషాలిటీస్ దానికి ఉంటాయి. దేన్ని తక్కువగా లేదా ఎక్కువగా చూసే ప్రశ్నే లేదు. ఏ దశకుండే ప్రత్యేకతలు ఆ దశకు ఉంటాయి మరి. ప్రతి దశకు నిర్దిష్టమైన లక్ష్యాలు నిర్దేశించబడ్డాయి. జీవితంలో ఒక దశ సవ్యంగా నిర్వహించబడితేనే మరో దశకు చక్కని ప్రారంభమవుతుంది. అంటే ఏ దశ కుండే ప్రాముఖ్యతలు దానికుంటాయి. ఉదా! నేను 90వ దశకంలో సైకాలజీలో పీజీ చదివే రోజుల్లో... రోజూ గ్రూప్ స్టడీ చేసేవారం. ఆయా చాప్టర్లను ఉప చార్టర్లుగా విభజించి ఒక్కో ఉప టాపిక్ ను ఒక్కొక్కరికి కేటాయించి, దాని పరిశీలన పూర్తయిన తర్వాత అందరం ఒకచోట చేరి ఒక్కో టాపిక్ గూర్చి విశ్లేషణాత్మకంగా చర్చించేవారం. ఆ క్రమంలో... వ్యక్తి- జీవిత దశలు గూర్చి ఆ దశల విభజన పూర్తి అయిన తర్వాత ఎవరికివారు వారి వారి టాపిక్లను పరిశీలన మొదలు పెట్టేవేళ, ఒక మిత్రుడు (ప్రస్తుతం మన రాష్ట్రంలో ఒక విశ్వవిద్యాలయంలో అత్యున్నత హోదాలో ఉన్నారు) వెంటనే పరుగు పరుగున వచ్చి, అరె దయాల్! ఈ దశ గూర్చి చదవడం కష్టంగా ఉంది. అనేకమైన విషయాలు అవగతమవుతున్నాయి. నాకైతే కొంత దిగులుగా ఉంది. మనం టాపిక్ మార్చుకుందాం! అన్నారు. అవును ఇది అనుభవ సత్యం, ప్రతి జీవిత దశకు స్పష్టమైన నిర్దిష్ట లక్ష్యాలు, ఉద్దేశాలు స్పష్టం చేయబడ్డాయి. అవి క్రమానుగతంగా అమలు చేయబడినప్పుడే సమగ్రాభివ ృద్ధి గమనించబడుతుంది. ఏ దశలో జరగాల్సింది ఆ దశలో జరిగితేనే జీవితం సవ్యంగా కొనసాగుతుంది. లేనిచో ఒకదాని ప్రభావం మరొక దానిపై ప్రత్యక్షంగానో, పరోక్షంగానో చూపిస్తుంది. జీవితంలో ఏ దశకు ఉండే ప్రత్యేకతలు ఆ దశకు ఉన్నా ప్రస్తుత రోజుల్లో ఆలోచింపజేస్తున్న దశలు రెండు... అవి యవ్వన, వ ృద్ధాప్య దశలు. ఈ రెండింటిలో వ ృద్ధాప్యం అనేది జీవితంలో చివరి ఘట్టం. అందుకే ఈ చివరి దశలో చక్కని తోడ్పాటు, ఆదరణ లభించబడాలి. తమ తమ జీవిత కాలంలో- వారు అనేక ఒడిదుడుకులకు, కష్టనష్టాలకు, అనుభవాలకు గురై, ఇక ఈ చివరి వ ృద్ధాప్య దశలో వారికి విధిగా ఓదార్పు, ఆదరణ, ప్రేమలు ఖచ్చితంగా అందించబడాలి. ఇది ఫర్జ్! ఒక మహానుభావుడు తన ప్రసంగంలో..... ఈ రోజుల్లో వ ృద్ధాశ్రమాల సంఖ్య పెరిగిపోవడం అనేది ఆందోళనకర విషయం అన్నారు. ఈ వ్యాఖ్య పట్ల ఏకీభవించాల్సిందే! విచారకరమే! ఒకటి మాత్రం వాస్తవం- వీరే (వ ృద్ధులు) లేకపోతే మనమే లేము కదా! ఈ నగ్న సత్యాన్ని గ్రహిస్తూ, విధిగా మన పితరుల్ని/ తల్లిదండ్రులను గౌరవించాల్సిందే! ఈ రోజుల్లో అడపాతడపా ఆయా వార్తలను గమనిస్తుంటే, వ ృద్ధాప్యంలో ఉన్న తల్లి /తండ్రిని ఎవరు లేని ప్రాంతాలలో, బస్టాండ్లలో, రైల్వేస్టేషన్లలో వదిలేయడం లాంటి వార్తలను, సంఘటనలను గమనిస్తుంటే గుండె తరుక్కుపోతోంది. కని పెంచి పోషించినందుకా- వారికి ఈ బహుమానం? జన్మనిచ్చిన వారిని చూసే విధానం ఇదేనా? అసలు వారే లేకపోతే వీరే లేరు కదా?

"తల్లిదండ్రి మీద దయలేని పుత్రుడు
పుట్టనేమి వాడు గిట్టనేమి
పుట్టలోని చెదలు పుట్టవా గిట్టవా
విశ్వదాభిరామ వినుర వేమ!"

దీని భావం- తల్లిదండ్రులపై ప్రేమ లేని కుమారుడు పుట్టిననూ, చచ్చిననూ ఒకటే. పుట్టలలో పుట్టి ఎవరికి ఉపయోగం లేక ఆ పుట్టలోనే చచ్చే చెదపురుగుల వలె తల్లిదండ్రులపై ప్రేమ లేని కుమారుని జన్మ వ్యర్థమే! దండగ!!

ఈ వాస్తవాన్నే యోగి వేమన ఏనాడో వెల్లడి చేశారు. కుటుంబం అనేది సాధారణంగా ఒక వంశానికి సూచనగ, చక్కని లింకుగ ఉంటుంది. భార్యాభర్తలు మరియు వారి సంతానం ఒక కుటుంబంగా విశ్వవ్యాప్తమైనదిగా ఉంటుంది. కుటుంబంలో భార్య భర్తలు (తల్లిదండ్రులు) వారి వారి బాధ్యతలను ఉమ్మడిగా, సవ్యంగా నిర్వహిస్తే అట్టి కుటుంబం వర్ధిల్లుతుంది. జన్మనిచ్చిన వారిని (తల్లి మరియు తండ్రి) విధిగా గౌరవిస్తూ సన్మానించవలెనని స్పష్టం చేయబడింది. ఇలా కాకుండా, తల్లిదండ్రులను దూషించటం, శపించడం, కొట్టడం వంటివి పాపంతో కూడిన దోషాలు. ఇవి శాపకరమే. కనుక, విధిగ జన్మనిచ్చిన వారిని గౌరవిస్తూ, సన్మానించవలెను. దీనికి విరుద్ధంగా చేయడం పాపకరమే! గమనించండి. ఇక వ ృద్ధాప్యానికి మొదటి చిహ్నం పదవి విరమణ లేదా 60 ప్లస్. దీని అర్థం తెల్ల జుట్టు కాదు, ఈ కలికాలంలో చిన్న వయస్సులోనే బాల నెరుపు గమనించబడుతోంది కదా! కొందరు తమ పదవీ విరమణ అయిన తర్వాత ఇక అంతా అయిపోయిందనే నూన్యతా భావానికి గురవుతుంటారు ఇది కరెక్ట్ కాదు. మానసిక ద ృఢత్వంతో, సరైన ఫిట్నెస్తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాలి. జీవితంలో నేర్చుకున్న విషయాలు, గడిచినా అనుభవాలు, చదివిన విషయాల సూర్తితో ఇతరులకు మార్గదర్శకం చేయాలి. పెద్దరికం ప్రదర్శిస్తూ పదిమందికి సహాయకారిగా ప్రవర్తించాలి. సంపాదించిన జ్ఞానాన్ని అనుభవాన్ని విజ్ఞతతో పంచాలి. ఎందుకనగా-" పెద్దల మాట సద్ది మూటలు" గా ఏనాడో చెప్పబడింది. గడించిన విశేష అనుభవంతో చక్కని హితబోధ చేస్తూ మార్గదర్శకులుగా నిలవాలి. ఇదే పోకడ కొనసాగితే పూర్తి ఆత్మసంత ృప్తి లభిస్తుంది. దీంతో ఇక నూన్యతా భావం దరికి రాదు. ఇక కుమారులు/ కుమార్తెలు వ ృద్ధాప్యంలో ఉండే తల్లిదండ్రులకు సరైన భరోసా, ఆసరా విధిగా అందించాలి. ఇదే మీరు చేయకుంటే రేపటి మీ పరిస్థితి ఎలాగుంటుందో అంటూ కర్మ సిద్ధాంతాన్ని గూర్చి ఆలోచించాలి. వ ృద్ధాప్యంతో వారు తమ తమ జీవనయానంలో అనేక కార్యక్రమాలను నిర్వహించి చివరి దశకు చేరుకున్న ఈ దశలో ప్రశాంతతను అందించడం వారి పిల్లల కనీస కర్తవ్యం. అయితే కొన్ని సందరాలేలో గ్యాప్ లు రావడంతో పరిస్థితుల్లో, వ్యవహార శైలి, ప్రవర్తనా విధానాలలో తేడాలు గమనించబడుతున్నాయి. దీంతో విలువలనేవి హరించుకుపోతున్నాయి. మానవత్వం కనుమరుగైపోతోంది. వ ృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు ఆదరించాల్సిన కనీస బాధ్యత వారి పిల్లలదే, దీనికి విరుద్ధంగా ప్రవర్తిస్తే పాపమే మరి. తమ జీవితాలను తమ పిల్లల సంక్షేమం కోసం శ్రమించిన వారిని విధిగ గౌరవిస్తూ చక్కగా ఆదరించాల్సిన బాధ్యత వారి పిల్లలదే! కనుక వ ృద్ధుల/ తల్లిదండ్రుల సంరక్షణను భారంగా చూడకుండా బాధ్యతతో వ్యవహరించాలి. ఇదే తమ కనీస ధర్మంగా, నైతిక కర్తవ్యంగా భావిస్తూ వారిని ఆదరించాలి. వారి దీవెనలకు అర్హత సాధించాలి. పెద్దలకు సరైన గౌరవం సానుభూతి ఆదరణ ఇవ్వడం అనేది తప్పనిసరి. తల్లిదండ్రుల యోగక్షేమాలను బాధ్యతగా చూడాలి తప్ప వారిని ఏమాత్రం భారంగా చూడకూడదు. వారే లేకపోతే మనమే లేమనే వాస్తవాన్ని గ్రహిస్తూ విలువలతో ప్రవర్తించాలి. కాని నేటి రోజుల్లో కొన్ని సందరాలేలో మానవత్వపు విలువలు అడుగంటి పోవడంతో చూడకూడని ద ృశ్యాలు వినకూడని విషయాలు గమనించాల్సి వస్తోంది. చాలా చాలా విచారం.

ప్రతి వ్యక్తి జీవితంలో చివరి అధ్యాయం వ ృద్ధాప్యం (నీకూ- నాకూ- అందరికీ-) ఒక విధంగా ఆ దశ వరకు సవ్యంగా చేరుకోవడమే దీవెనకరం. అందుకే దీవెనకరమైన, సున్నితమైన దశ అయినా వ ృద్ధాప్యంలో ప్రేమ,సహనం, ఆదరణ, ఆప్యాయతలను విధిగ అందించడమే మన కర్తవ్యం. ఇదే నిజమైన నాగరికత మరియు మానవత్వానికి చిహ్నం. మన భవిష్యత్తు మరియు బ్రతుకులు చక్కగా ఉండాలంటే మనల్ని కన్నవారిని గౌరవిస్తూ, సదా సన్మానించాలి. ఎందుకంటే, ఓల్డ్ ఈజ్ గోల్డ్, నాట్ రోల్డ్ గోల్డ్.

డాక్టర్ ఎం. ప్రభుదయాల్ - కొత్తగూడెం
పూర్వ ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, భద్రాచలం
మాజీ సెనేట్ మెంబర్, కాకతీయ విశ్వవిద్యాలయం- వరంగల్
జీవిత సభ్యుడు ఐపటిఈ

# నీలాద్రీశ్వర ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే మట్టా రాగమయి

- ఆలయ ప్రాంగణంలో కోనేటి పునః నిర్మాణం పనులకు ఎమ్మెల్యే మట్టా దంపతుల శంకుస్థాపన





**చర్చ, సత్తుపల్లి:** పెనుబల్లి మండలం లోని నీలాద్రీశ్వర ఆలయంలో బుధవారం పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు.అనంతరం పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతుల సహకారంతో నీలాద్రీశ్వర ఆలయ ప్రాంగణంలో కోనేటి పునః నిర్మాణం అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు.అనంతరం నీలాద్రి అటవీ ప్రాంతంలో కోతులు తదితర మూగ జీవాలకు ఆహారంగా పండ్లు,ఫలాలు అందించారు డాక్టర్ మట్టా దంపతులు.శ్రీనివాస పురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు.

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలు






**చర్చ:- హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలుర కళాశాల లో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య మరియు హుస్నాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో క్యాట్కో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బూట్ల రాజ మల్లయ్య ప్రధాన వక్తగా హాజరై విద్యార్థులకు వినియోగదారుల హక్కుల పై అవగాహన కల్పించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ సందరరేగా ఆయన మనం ప్రతిఏటా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకుంటామని చెప్పారు.వినియోగదారులు ప్రతి కొనుగోలు పై తప్పక రసీదు పొందాలని తద్వారా నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని రాజమల్లయ్య తెలిపారు. భారత ప్రభుత్వం 1986 వినియోగదారుల హక్కుల చట్టాన్ని సవరణ చేసి వినియోగదారుల సౌలభ్యం కోసం 2019 వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా మనము ఎక్కడ వస్తువు కొన్న ఉదాహరణకు ఢిల్లీ, ముంబై లో మనం టూర్ కు వెళ్ళినప్పుడు ఏదైనా వస్తువు కొనుగోలు చేసి నష్టపోయినప్పుడు మనముండే ప్రదేశం కానివ్వండి ఏదైనా గ్రామీణ ప్రాంతము అయినా ఏ జిల్లాలో వాళ్ళం అదే జిల్లాలో వినియోగదారుల కమిషన్ లో కేసులు వేసుకొని నష్టపరిహారం పొందే అవకాశం కల్పించడం జరిగిందని చెప్పారు. మోసపూరిత ప్రకటనలు యాడ్ ఇచ్చేటువంటి సెలబ్రిటీలకు 50 లక్షల వరకు జరిమానా తో పాటు జైలు శిక్ష విధించనుందని,కల్తీలు చేసిన వారికి కూడా జైలు శిక్షతోపాటు జుర్మాన విధించే విధంగా కొత్త చట్టం వచ్చిందని చెప్పారు.ఆన్లైన్ కొనుగోలు చేసే వాళ్ళు కూడా నష్టం జరిగితే వినియోగదారుల కమిషనర్లను ఆశ్రయించవచ్చని రాజామల్లయ్య పేర్కొన్నారు. భారత ప్రభుత్వం సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. తప్పుడు ప్రచారం మోసాలు చేసే పెద్ద పెద్ద కంపెనీల పైన కూడా సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీకి ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకునే అవకాశం ఉందని, అదేవిధంగా స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ,డిస్టిక్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీస్ కూడా పనిచేస్తూ ఉన్నాయని చెప్పారు.కావున వినియోగదారులు తమ ఇంటి వద్ద నుండే తమ మొబైల్ ఫోన్ల ద్వారా అంతర్జాలం ద్వారా ఫిర్యాదులు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని అన్నారు. అందుకు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్లైన్ నెంబర్ 1915 లేదా **8800001915** ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చునని రాజామల్లయ్య చెప్పారు. వినియోగదారుల మైనటువంటి మనము మన హక్కులను తెలుసుకుని బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వినియోగదారులుగా మన హక్కులు వస్తువులను సేవలను ఎంపిక చేసుకునే హక్కు, సమాచారం పొందే హక్కు, ప్రాతినిధ్యం వహించే హక్కు- వినియోగదారుల రక్షణహక్కు, వినియోగదారుల విద్యను అభ్యసించే హక్కు, మన హక్కులని వాటిని వివరించారు.విపణి వీధిలో వినియోగదారుడే రారాజు అని రాజమల్లయ్య చెప్పారు. బిఐఎస్( భారత ప్రమాణాల సంస్థ )రూపొందించిన బిఐఎస్ కేర్ ఆప్ ను ప్రతి వినియోగదారుడు ప్లేస్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించాలని అన్నారు. వస్తువుల నాణ్యత చిహ్నాలు అయినటువంటి ఆగ్ మార్కు, ఐఎస్ఐ,హాల్ మార్క్ వంటివి పరిశీలించి కొనుగోలు చేయాలని రాజమల్లయ్య చెప్పారు.బిఐఎస్ కేర్ ఆప్ ద్వారా ఫిర్యాదు కూడా చేయవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంక్షేమ సంఘం ప్రతినిధి కొత్తపల్లి రాజేందర్, హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వాసవి, కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్ ఎస్ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.రణధీర్ కుమార్, అధ్యాపకులు వి రజిని, ఎస్ సత్యనారాయణ, బి ఎల్లయ్య, పి చంద్రమోహన్, ఎస్ అశోక్, ఎం వెంకటేష్, మమత తదితర అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్‌లో ఐపిఎస్ విద్యార్థుల ప్రతిభ

- విద్యార్థుల అభినందించిన పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్
- ప్రిన్సిపల్ కృష?ప్రియ.




**చర్చ,సుల్తానాబాద్:** రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి పాఠశాల ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారని. చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ క ృష? పేరు పేర్కొన్నారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 24 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన 14 సంవత్సరాల బాలబాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఐపిఎస్ విద్యార్థులు ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎం. సంప్రీత్, ఏడవ తరగతి చదువుతున్న ఈ. వర్షిత ఉత్తమ ఆటతీరుతో బ్రాంజ్ మెడల్స్‌ను కైవసం చేసుకున్నారు.ఈ సందరరేగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ క ృష?ప్రియ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం పాఠశాలకు గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,శివ,సతీష్, మమత,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఓ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా సయ్యద్ ముజివుద్దీన్



**చర్చ : పెద్దపల్లి :** స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా సయ్యద్ ముజీవుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎస్ ఐ ఓ నిర్వాహకులు తెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్రం, స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పెద్దపల్లి జిల్లా ఎన్నికలను నిర్వహించారు. ఈ సందరరేగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎస్ ఐ ఓ రాజ్యాంగం ప్రకారం, స్పష్టంగా నిర్వచించబడిన రాజ్యాంగ లక్షణాల ఆధారంగా నాయకత్వం అప్పగించబడుతుందని అన్నారు. వీటిలో ఇస్లామిక్ జ్ఞానం, దైవ స్ప ృహ, వ్యవహారాలలో వివేకం, లోతైన అవగాహన మరియు అభిప్రాయంలో ద ృఢత్వం, రాజ్యాంగానికి కఠినంగా కట్టుబడి ఉండటం, అల్లాహ్ మార్గంలో స్థిరత్వం మరియు చురుకైన ప్రయత్నం మరియు సంస్థాగత నైపుణ్యాలు ఉన్నాయనీ తెలిపారు. నాయకత్వం ఒక పవిత్రమైన నమ్మకంగా ఉండేలా చూసుకోవడానికి ఎన్నికైన నూతన అధ్యక్షుడు కట్టుబడి ఉండాలని అన్నారు.అనంతరం సయ్యద్ ముజిఫుద్దీన్ ఎస్ ఐ ఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సయ్యద్ ముజీవుద్దీన్ మాట్లాడుతూ 2019 నుండి ఎస్ ఐ వో తో అనుబంధం ఉన్నట్లు పేర్కొన్నారు.గతంలో ఫారిన్ యూనిట్ యూనిట్ ప్రెసిడెంట్, ఐసిఎ ఆర్గనైజర్ మరియు పిఆర్ మరియు మీడియా సెక్రటరీగా సంస్థకు సేవలందించినట్లు తెలిపారు. విద్యార్థుల మేధో, నైతిక మరియు సామాజిక అభివ ృద్ధికి నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.

# సగం పూర్తయ్యాక అర్హత లేదంటారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కొత్త కష్టాలు

: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషా'త్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ తర్వాత చేసిన ఇంటింటి సర్వేలో పొందుపర్చిన అంశాలకు లబ్ధిదారుల వివరాలకు పొంతన కుదరడం లేదు. ముందు అర్హులుగా గుర్తించినవారు ఇప్పుడు అనర్హులుగా మారిపోతున్నారు. ఆదిలాబాద్? జిల్లాలో తొలివిడత ప్రభుత్వం 16,373 ఇళ్లను మంజూరు చేసింది. అయితే ఇప్పటి వరకు కేవలం 39 ఇళ్ల మాత్రమే నిర్మాణం పూర్తయ్యాయి. మరో 8,379 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి.తాంసి మండలం పొన్నారికి చెందిన జంగంవార్ సుజాతకు భర్త లేడు. ఇద్దరు కుమారులతో రేకుల షెడ్డులో నివాసం ఉండేది. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవ్వడంతో ఉంటున్న ఇంటిని కూల్చివేసి కొత్త ఇంటి నిర్మాణం చేపట్టింది. పునాది వరకు రూ.లక్ష బిల్లు వచ్చింది. స్లాబ్ వరకు నిర్మాణం పూర్తిచేసి బిల్లుకోసం వెళ్తే ఇల్లు ఎల్-3 కింద నమోదై ఉందని తెసులుకున్నారు. దీంతో ఆమె పరిస్థితి దయనీయంగా మారింది. ఇలా ఎల్-1 లబ్ధిదారులుగా అర్హులై ఉన్న 141 మందిని ఎల్-3లో(అనర్హులు) చేర్చటంతో వారంతా ఆదోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో అత్యధికంగా ఇంద్రవెల్లి మండలంలో 53ఇళ్ల లబ్ధిదారులను ప్రభుత్వం ఎల్-1, 2, 3 అని మూడు రకాలుగా విభజించి ఎంపిక చేసుకుటుంది. ఎల్-1 అంటే ఇంటి నిర్మాణానికి స్థలం కలిగి ఉండి, పక్కానివాసం లేని నిరుపేదలు. అలాంటివారికి రూ.5 లక్షలతో ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది తొలిప్రాధాన్యత., గాదిగూడలో 40, ఆదిలాబాద్ గ్రామీణంలో 23 మంది ఉన్నారు.ఎల్-2 అంటే ఇంటి స్థలంతో పాటు ఇల్లు లేనివారు.

# మల్లేష్ కుటుంబానికి న్యాయం కోసం అఖిలపక్ష జే.ఎ.సి ఎర్పాటు

**- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన సమావేశం.**



**చర్చ,గోదావరిఖని:** గోదావరిఖని చౌరస్తాలో చిరు వ్యాపారి మల్లేష్ కు చెందిన షాపు అక్రమ కూల్చివేతకు రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బాధ్యత వహించాలని ,మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జే.ఎ.సి ఎర్పాటు చేశారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన స్ధానిక అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో అఖిల పక్ష జే.ఎ.సి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలో జరుగుతున్న అక్రమ కుల్చివేతలు చిరు వ్యాపారుల దుకణాల కుల్చివేతలపై చర్చించారు. చిరు వ్యాపారులకు నూతనంగా నిర్మాణం చేస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణాలు ఉచితంగా ఇవ్వాలని, ఇటీవల గోదావరిఖని పట్టణంలో దారి మైసమ్మ గుడులను కుల్చిన అధికారులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సిరిశెట్టి మల్లేష్ దీక్షకు మద్దతుగా జే.ఎ.సి కమిటి దీక్షలో పాల్గోని పూర్తి కార్యచరణ దీక్ష శిబిరం వద్ద ప్రకటిస్తామని జే.ఎ.సి కమిటి తెలిపారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రాంతంలోని కార్మిక సంఘాలు వ్యాపారులు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలను అఖిల పక్ష జే.ఎ.సిలోకి అహ్వానిస్తున్నమని వారు కలసి రావాలని కోరారు. ఈ సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, హెచ్.ఎం.ఎస్ యూనియన్ నాయకులు తోట వేణు, బీ.జే.పి పార్టీ మేరుగు హన్మంత్ గౌడ్, కొండపర్తి సంజీవ్, కోమల్ల మహేష్, న్యూ ఇండియా పార్టీ నాయకులు జే.వి.రాజు, వేముల అశోక్, ఐఎఫ్టియు నాయకులు కృష్ణ?, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు తోకల రమేష్ తో పాటు బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కల్వచర్ల కృష్ణ?వేణి, గాధం విజయ, జనగామ కవిత సరోజినీ, బుర్రి వెంకటేష్, రమ్య యాదవ్, ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామక్రిష?, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలు

**చర్చ:- హుస్నాబాద్:**

హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలుర కళాశాల లో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య(%జూూజూ%) మరియు హుస్నాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో క్యాట్కో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బూట్ల రాజ మల్లయ్య ప్రధాన వక్తగా హాజరై విద్యార్థులకు వినియోగదారుల హక్కుల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మనం ప్రతిఏటా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని జరుపుకుంటామని చెప్పారు.వినియోగదారులు ప్రతి కొనుగోలు పై తప్పక రసీదు పొందాలని తద్వారా నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని రాజమల్లయ్య తెలిపారు. భారత ప్రభుత్వం 1986 వినియోగదారుల హక్కుల చట్టాన్ని సవరణ చేసి వినియోగదారుల సౌలభ్యం కోసం 2019 వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా మనము ఎక్కడ వస్తువు కొన్న ఉదాహరణకు ఢిల్లీ, ముంబై లో మనం టూర్ కు వెళ్ళినప్పుడు ఏదైనా వస్తువు కొనుగోలు చేసి నష్టపోయినప్పుడు మనముండే ప్రదేశం కానివ్వండి ఏదైనా గ్రామీణ ప్రాంతము అయినా ఏ జిల్లాలో వాళ్ళం అదే జిల్లాలో వినియోగదారుల కమిషన్ లో కేసులు వేసుకొని నష్టపరిహారం పొందే అవకాశం కల్పించడం జరిగిందని చెప్పారు. మోసపూరిత ప్రకటనలు యాడ్ ఇచ్చేటువంటి సెలబ్రిటీలకు 50 లక్షల వరకు జరిమానా తో పాటు జైలు శిక్ష విధించనుందని,కల్తీలు చేసిన వారికి కూడా జైలు శిక్షతోపాటు జుర్మాన విధించే విధంగా కొత్త చట్టం






వచ్చిందని చెప్పారు.ఆన్లైన్ కొనుగోలు చేసే వాళ్ళు కూడా నష్టం జరిగితే వినియోగదారుల కమిషనర్లను ఆశ్రయించవచ్చని రాజామల్లయ్య పేర్కొన్నారు. భారత ప్రభుత్వం (%జ జ ా ూ%) సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. తప్పుడు ప్రచారం మోసాలు చేసే పెద్ద పెద్ద కంపెనీల పైన కూడా సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీకి ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకునే అవకాశం ఉందని, అదేవిధంగా స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ,డిస్టిక్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీస్ కూడా పనిచేస్తూ ఉన్నాయని చెప్పారు.కావున వినియోగదారులు తమ ఇంటి వద్ద నుండే తమ మొబైల్ ఫోన్ల ద్వారా అంతర్జాలం ద్వారా ఫిర్యాదులు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని అన్నారు. అందుకు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్లైన్ నెంబర్ 1915 లేదా 8800001915 ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చునని రాజామల్లయ్య చెప్పారు. వినియోగదారులమైనటువంటి మనము మన హక్కులను తెలుసుకుని బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వినియోగదారులుగా మన హక్కులు వస్తువులను సేవలను ఎంపిక చేసుకునే హక్కు, సమాచారం పొందే హక్కు, ప్రాతినిధ్యం వహించే హక్కు-వినియోగదారుల రక్షణహక్కు, వినియోగదారుల విద్యను అభ్యసించే హక్కు, మన హక్కులని వాటిని వివరించారు.విపణి వీధిలో వినియోగ దారుడే రారాజు అని రాజమల్లయ్య చెప్పారు. బిఐఎస్( భారత ప్రమాణాల సంస్థ )రూపొం దించిన బిఐఎస్ కేర్ ఆప్ ను ప్రతి వినియోగదారుడు ప్లేస్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించాలని అన్నారు. వస్తువుల నాణ్యత చిహ్నాలు అయినటువంటి ఆగ్ మార్కు, ఐఎస్ఐ,హాల్ మార్క్ వంటివి పరిశీలించి కొనుగోలు చేయాలని రాజమల్లయ్య చెప్పారు.బిఐఎస్ కేర్ ఆప్ ద్వారా ఫిర్యాదు కూడా చేయవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంక్షేమ సంఘం ప్రతినిధి కొత్తపల్లి రాజేందర్, హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వాసవి, కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్ ఎస్ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.రణధీర్ కుమార్, అధ్యాపకులు వి రజిని, ఎస్ సత్యనారాయణ, బి ఎల్లయ్య, పి చంద్రమోహన్, ఎస్ అశోక్, ఎం వెంకటేష్, మమత తదితర అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి జయంతి వేడుకలు



**చర్చ:- హుస్నాబాద్:** భారత మాజీ ప్రధానమంత్రి, భారత రత్న, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు క్రీ.శే. అటల్ బిహారీ వాజపేయి గారి జయంతిని పురస్కరించుకుని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన స్మృతికి పూలమాల వేసి,నివాళులు అర్పిస్తూ దీపాలను వెలిగించి, స్మరించుకోవడం జరిగిందిఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి గారు విలువలతో కూడిన రాజకీయాలను చేశారని, ఒక్క ఓటుతో ప్రభుత్వాన్ని వదులుకుని, దేశానికి ఒక్క స్ఫూర్తిధాయకమైన మెసేజ్ ఇచ్చారని, అధికారం కోసం ఎప్పుడూ వాజపేయి గారు పాకులాడే లేదని, ప్రజల యొక్క విశ్వాసాన్ని పోందిన మొట్టమొదటి రాజకీయ నాయకుడు అటల్ జీ అని కోనియాడారు. ఆయన యొక్క పోరాట సూర్తీ మాలాంటి యువకులకు సూర్తిదాయకమని ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి, బీజేపీ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన ద్వారా దేశంలోని మారుమూల గ్రామాలకు రోడ్డు వేయించిన మహానుభావులు వాజపేయి గారని కోనియాడారుఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కర?కంటి నరేష్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు రైనా నాయక్, బీజేవైయం మండల అధ్యక్షుడు ఇటిక్యాల కుమారస్వామి, సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, వెల్దండి సంతోష్, వరియోగుల అనంతస్వామి, అశాడపు శ్రీనివాస్, నాయకులు చిలుపూరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ బిల్డింగ్ ప్రారంభం

**- కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం...**
**- మెరుగైన పని వాతావరణంతో ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు**
**- మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక వసతులు, విశ్రాంతిగది ఏర్పాటు**










**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో ఆధునీకరించిన టూ టౌన్ పోలీస్ స్టేషన్ భవనాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతనంగా తీర్చిదిద్దిన విభాగాలను పరిశీలించారు.గతంలో ఈ భవనం పై అంతస్తులో ఉన్న సీసీఎస్ (%జజూ%) పోలీస్ స్టేషన్ను రూరల్ ఏసీపీ కార్యాలయ ఆవరణలోకి మార్చారు. దీంతో మొత్తం భవనాన్ని టూ టౌన్ పోలీస్ స్టేషన్ అవసరాలకు అనుగుణంగా కేటాయించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది పెరగడం, ముఖ్యంగా మహిళా పోలీసుల సంఖ్య పెరగడంతో వారి కోసం ప్రత్యేకంగా విశ్రాంతి గది, ఇతర మౌలిక వసతులను కల్పించారు.?ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పించడం వల్ల వారు మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవలను అందిస్తారని అన్నారు. ఆధునిక హంగులతో సిద్ధమైన ఈ పోలీసు స్టేషన్ ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలవుతుందని, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మహిళా సిబ్బంది సౌకర్యార్థం ప్రత్యేక బారక్ను నిర్మించడం సంతోషకరం అని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ స ృజన్ రెడ్డితో పాటు పలువురు ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల మొక్కజొన్న పంటలను ధ్వసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- గిరిజన మహిళపై ఎస్ ఐ దాడిని ఖండించండి**

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు**




**చర్చ : ప్రతినిధి కుక్కునూరు కుక్కునూరు డిసెంబర్ 24 :** గిరిజనులు సాగు చేసిన మొక్కజొన్న పంటను దగ్గరుండి దున్నేసి అడ్డువచ్చిన గిరిజన మహిళ పై దాడి చేసిన ఎస్సై డి దుర్గ మహేశ్వరరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు దాడిని ఖండిస్తూ బుధవారం నాడు కుక్కునూరు ప్రధాన రహదారి వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా లోని బుట్టాయిగూడెం మండలం ఇనుమూరు గ్రామానికి చెందిన 57 కుటుంబాల వారు ఎల్ టీ ఆర్. 1/70 చట్టానికి చెందిన భూమి గత 30 సంవత్సరాలు నుంచి గిరిజనులు సాగు చేస్తున్నారని అన్నారు. గ్రామ రెవెన్యు పరిధిలో గల సర్వే నెంబర్ 2215 2.3.34 2, 2235 2.8.74 , 2105 2.6.67 2, 2175 2.7.52 ??, 213లో ఎ.9.50 సెంట్లు, 214లో ఎ.7.00 సెంట్లు ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వారు నిర్వహించిన సర్వే ప్రకారం సదరు భూములు ప్రభుత్వ భూములుగా నమోదు అయ్యాయని గుర్తు చేశారు. ఆ భూములపై ఎస్ డి సి.పి ఓ, హైకోర్టులో కేసులు ఉన్నాయని ప్రస్తుతం ఆ భూమిలో మొక్కజొన్న, బొబ్బర పంట సాగు చేస్తున్నారు. మంగళవారం నాడు సాయంత్రం మూడు గంటల సమయంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో ప్రొడక్ట్ ఆర్డర్ ఉందన్న పేరుతో గిరిజనులు వేసిన మొక్కజొన్న, బొబ్బర పంటలను ఎస్ఐ దగ్గరుండి దున్నిస్తుండగా విషయం తెలుసుకున్న స్థానిక గిరిజనులు అడ్డుకున్నారని అన్నారు. ఎస్ ఐ దుర్గ మహేశ్వరరావు మహిళలు చూడకుండా విచక్షరహితంగా లాగేయడంతో పాటు ఎక్కడ పడితే అక్కడ చేతులు వేయటం పిడుగులు గుద్దటం చేస్తూ మహిళపై దాడి హేయమైన చర్యని అన్నారు. దాడి చేసిన ఎస్ ఐ పై ఎస్ ఎస్ టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, గిరిజనేతరులకు వత్తాసుగా వ్యవహరిస్తున్న రెవిన్యూ అధికారుపై చర్యలు తీసుకోపోతే ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, సభ్యులు నెర్రబోయిన సాయిరాం, తిరోజుల సురేష్, కడారి తిరపతయ్య, ముత్తేష్, లాడే వెంకట్రావు,నాగరాజు,జోగరావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బలైపోతున్న బతుకులు

**- బెల్టుషాపులతో నిత్యం మద్యం మత్తులో యువత**
**- కుటుంబాలను ఆగం చేసుకుంటున్న మద్యంప్రియులు**
**- నియంత్రణలేని బెల్టుషాపులతో ఆగమాగం..**
**- గుడులు, బడులకు సమీపంలోనే వైన్స్ ఏర్పాటు**
**- పట్టించుకోని ఎక్సైజ్ శాఖాధికారులు**





**చర్చబీకొత్తగూడెం:**
'యువత మేలుకో... మద్యం మత్తు నుంచి కోలుకో... కోరికోరి కుటుంబాలను ఆగం చేసుకోకు... కన్నవారిని... కుట్టుకున్నవారిని కన్నీటిపాలుచేసి నిండు జీవితాన్ని కడతేర్చుకోకు...' మద్యానికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు ఇలా పలువురు హితబోధ చేసినప్పటికీ యువతలో మాత్రం మార్పు రావడంలేదు. నిత్యం బెల్టుషాపుల చుట్టూ తిరుగుతూ జీవితాలను పోగొట్టుకుంటున్నారు. ఇటీవల బెల్టుషాపుల సంఖ్య మరింతగా పెరగడంతో మద్యం సేవించేవారి సంఖ్య పెరుగుతూ పోతోంది. రోజువారీ కూలీలు పనులు చేసుకోవడం మానేసి పొద్దస్తమానం బెల్టుషాపుల్లోనే కాలం గడుపుతున్నారు. అంతేకాకుండా రోజంతా కష్టపడగా వచ్చిన కూలీ డబ్బులను సైతం బెల్టుషాపుల్లో ఖర్చుచేస్తూ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. ఇటీవల మద్యం సేవించి అనారోగ్యాలపాలవడమే కాకుండా ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్న వారి సంఖ్య పెరుగుతూపోతోంది.

**నియంత్రణలేని బెల్టుషాపులతో ఆగమాగం..**

ఇటీవల కొత్తగా మద్యం టెండర్లు దక్కించుకున్నవారు వైన్ షాపులను దేవాలయాలు, విద్యాలయాలకు సమీపంలో షాపులు ఏర్పాటు చేయడం గమనార్హం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం, రామవరం ప్రధాన కూడిలి కేంద్రాల్లో ఉన్న వైన్‌షాపులకు సమీపంలోనే విద్యాలయాలు ఉన్నప్పటికీ పట్టించుకునేవారు లేకుండాపోయారు. నిబంధనలను అమలు చేయాల్సిన ఎక్సైజ్ శాఖాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. మద్యానికి బానిసై కుటుంబాలు రోడ్డున పడుతున్నా సంబంధిత శాఖలు మాత్రం కళ్లప్పగించి చూస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఎన్నికల ముందు బెల్ట్ షాపులు ఎత్తేస్తామని హామీలు ఇచ్చిన నాయకులు... ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నా చర్యలు శూన్యమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గల్లీల్లో ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుల కారణంగా మద్యంప్రియులు మద్యానికి బానిసవడమే కాకుండా నిత్యం అల్లర్లు, గొడవలతో ప్రశాంతంగా ఉన్న బస్తీలను సైతం రెడ్‌జోన్ ఏరియాలుగా మార్చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. సింగరేణి కార్మిక ప్రాంతం కావడంతో నడిరోడ్డుపైనే మద్యం సేవించడం, వాహనాలు అడ్డంగా నిలిపివేయడం, ప్రశ్నించిన వారితో గొడవలకు దిగడం సర్వసాధారణంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. రామవరం మెయిన్ రోడ్డు నుంచి శివాలయానికి వెళ్లే దారిలో భక్తులు తలదించుకుని వెళ్లాల్సి వస్తోంది.

**కల్తీ మద్యం కారణమా...?**

రామవరం ప్రాంతానికి చెందిన మిర్చి బండి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పవన్ కోరి (పవన్) మద్యానికి బానిసై ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. వైద్య పరీక్షల్లో లివర్, కిడ్నీలు పూర్తిగా దెబ్బతిన్నాయని వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చేసేది లేక గాంధీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయించి ఇంటికి తీసుకొచ్చిన కొద్ది రోజులకే మంగళవారం రాత్రి పవన్ మ ృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు బోరున విలపించగాం మద్యం మహమ్మారి మరో కుటుంబాన్ని కబళించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే బెల్టుషాపుల్లో విక్రయించే మద్యం కల్తీ అయి ఉంటుందేమోనని పలువురు మద్యంప్రియులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వరుసగా పలువురు మద్యం సేవించినవారు అనారోగ్యాలకు గురికావడం ఈ విషయానికి బలాన్ని చేకూరుస్తోంది. గతంలో రామవరం మెయిన్ సెంటర్‌లో మూడు వైన్ షాపులు ఉండగా, ప్రస్తుతం కొత్త మద్యం పాలసీ ప్రకారం రెండు వైన్ షాపులతో పాటు లెక్కలేనన్ని బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు అప్పుడప్పుడు దాడులు చేసి వెళ్లిపోతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ శాఖ కూడా ఫిర్యాదు చేస్తే వచ్చి వెళ్లిపోతుందే తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. మరికొంతమంది ప్రాణాలు పోకముందే ఎక్సైజ్, పోలీస్ శాఖాధికారులు స్పందించి రామవరంలోని బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

## నేడు విడుదల కానున్న చిత్రం



శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో 'దండోరా' ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుంటాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకున్నట్లు తెలిపారు. 'అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని 'బలగం'తో పోలుస్తున్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చనీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం' అని చెప్పారు.

# ఆఖరికి సావే సచ్చిపోయింది

## మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల




నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. 'ది గర్ల్‌ఫ్రెండ్' తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే 'మైసా' పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో అమాయకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్స్ట్ మూవీ 'మైసా' కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, 'మైసా' ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. 'మైసా' అంటే 'అమ్మ' అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు. రష్మికతో పాటు, 'పుష్ప 2'లో విలన్ పాత్రతో మెప్పించిన తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్‌తోనే 'మైసా'పై అంచనాలు భారీగా పెరిగాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఇది నిలవనుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఢిల్లీలో మెగా హంగామా..

# 'పెద్ది' షూటింగ్ లో రామ్ చరణ్!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'పెద్ది' షూటింగ్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా మూవీపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు ప్రేక్షకుల్లో విపరీతమైన హైప్‌ను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా టీజర్‌లోని క్రికెట్ షాట్, 'చికిరి చికిరి' పాటలోని స్టెప్పులు జనాలను బాగా ఆకట్టుకున్నాయి.బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌తో పాటు పలువురు బాలీవుడ్ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ బర్త్‌డే కానుకగా సినిమా విడుదలకు సిద్ధమవుతుండటంతో, చిత్ర యూనిట్ షూటింగ్‌ను వేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ప్రస్తుతం 'పెద్ది' షూటింగ్ ఢిల్లీలో జరుగుతోంది.ఈ షెడ్యూల్ కోసం చిత్రబృందం రాజధానిలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం, ఏపీ భవన్, పార్లమెంట్ పరిసరాలు, ఇండియా గేట్ వంటి ప్రముఖ ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అంతేగాక ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం అండ్ లైబ్రరీతో పాటు ప్రధాని కార్యాలయ పరిధిలోనూ షూటింగ్ జరుగనుందన్న సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది.ఈ నేపథ్యంలో రామ్ చరణ్ ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం, లైబ్రరీని సందర్శించి అధికారులతో భేటీ అయిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత ఉత్తరాదిలో చరణ్‌కు ఏర్పడిన భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఇప్పుడు ఢిల్లీలో స్పష్టంగా కనిపిస్తోంది. షూటింగ్ ప్రాంతాలకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండగా, అక్కడి పోలీస్ సిబ్బంది కూడా చరణ్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించడం విశేషం.ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక లొకేషన్లలో షూటింగ్ జరగడం చూస్తే, దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను ఎంతో ప్రత్యేకంగా రూపొందిస్తున్నారని అభిమానులు భావిస్తున్నారు. మొత్తంగా 'పెద్ది' రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందన్న అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.






# ప్రభాస్ 'రాజాసాబ్' సెన్సార్ పూర్తి..

# 3 గంటలకు పైగా రన్ టైం

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హార్రర్ కామెడీ మూవీ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కాబోతోంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్దికుమార్ హీరోయిన్లుగా నటించారు.సినిమా ట్రైలర్, పాటలు ఇప్పటికే విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ డిసెంబర్ 27న హైదరాబాద్‌లో భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమాకు సెన్సార్ పూర్తయింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యు/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. మరోవైపు, ఈ సినిమా రన్ టైమ్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మొత్తం రన్ టైం 183 నిమిషాలు (3 గంటల 3 నిమిషాలు)గా ఉంది. ఇన్ని గంటల పాటు ప్రేక్షకులను దర్శకుడు మారుతి థియేటర్ లో కూర్చోబెట్టగలరా అనేది ఆసక్తికరంగా మారింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ నుండి వస్తున్న వింటేజ్ స్టైల్ మూవీ కావడంతో, ఫ్యాన్స్ సినిమా కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# అఖండ-2 మేకింగ్ వీడియో విడుదల




బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'అఖండ 2' ఈ సినిమాలోని కొన్ని పవర్‌ఫుల్ సన్నివేశాలను జార్జియాలో రూపొందించారు. తాజాగా ఆ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించి మేకింగ్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ప్రస్తుతం ఈ సినిమా థియేటర్‌లో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. 'అఖండ 2: తాండవం' భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే తొలి ఆట నుంచే మిక్స్‌డ్ టాక్‌ను ఎదుర్కొన్న ఈ సినిమా, ఆ తర్వాత నెగటివ్ జోన్‌లోకి వెళ్లడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. తొలి వారంలోనే తీవ్ర తడబాటుకు గురైన ఈ చిత్రం, చివరకు డిజాస్టర్ దిశగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. 'అఖండ' సినిమా ఘన విజయం సాధించడంతో, దానికి సీక్వెల్‌గా వచ్చిన 'అఖండ 2'పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. దాంతో ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ కూడా భారీగా జరిగింది.తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడు, మలయాళం, హిందీ భాషలు, ఓవర్సీస్ మార్కెట్ కలిపి రూ.103 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదైంది. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా భారీ నష్టాలతో ముగిసే అవకాశం ఉందని అంచనా. 'అఖండ 2' బాక్సాఫీస్ పరంగా నిరాశపరిచినా, నందమూరి బాలకృష్ణ తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో తొలిసారి 100 కోట్ల గ్రాస్ మైలురాయిని అధిగమించారు. డిజాస్టర్ టాక్ వచ్చిన సినిమాతో కూడా ఈ స్థాయి వసూళ్లు సాధించడం విశేషమని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సినిమాపై మరింత ఆసక్తి పెంచేందుకు మేకర్స్ అఖండ 2 మేకింగ్ వీడియో విడుదల చేశారు. ఇందులో బాలయ్య యాక్షన్ సీన్స్, బోయపాటి డైరెక్షన్, లొకేషన్ ఇవన్నీ కూడా ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇందులోని పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్‌ని జార్జియాలో రూపొందింగా, ఇవి అలరిస్తున్నాయి.

# అనుమానాలపై క్లారిటీ ఇచ్చిన కియారా..



ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోంది. ఈమధ్య పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఈమె ఇప్పుడిప్పుడే బయటకు వస్తూ.. పలు మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటూ.. పలు విషయాలను అభిమానులతో పంచుకుంటోంది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా ఈమె ప్రెగ్నెన్సీపై వస్తున్న వార్తలకు.. పెరిగిపోతున్న అనుమానాలకు తాజాగా స్పందించి క్లారిటీ ఇచ్చింది కియారా అద్వానీ. ఈ ఏడాది తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ చేంజర్ సినిమాలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇక బాలీవుడ్లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ 2 సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా విజయాన్ని అందించలేదు.. ఇక ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ కూడా కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమాలో ఈమె బికినీ ధరించింది. అదే సమయంలో ప్రెగ్నెంట్ కూడా.. దీంతో ఈమె బికినీ సన్నివేశాల కోసం ఏఐ ఉపయోగించారంటూ కొంతమంది కామెంట్లు చేశారు. దీనిపై కూడా ఆమె స్పందించింది. అసలు విషయంలోకి వెళ్తే తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కియారా అద్వానీ మాట్లాడుతూ.. "నేను ఎప్పుడు గరరే దాల్చాను? ఎలా షూటింగ్స్ మేనేజ్ చేశాను? అని చాలామంది అనుమానపడ్డారు. భయపడకు అంటూ నా కడుపులో ఉన్న బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని.. అటు గరరే దాల్చినపుడు ఏడు నెలల వరకు షూటింగ్స్ లో పాల్గొన్నాను. అలా పాల్గొన్న ప్రతిసారి చిత్ర బృందం నాకు ఎంతో సహాయపడింది" అంటూ తెలిపింది. అలాగే వార్ 2లో బికినీ సన్నివేశంపై వస్తున్న వార్తల గురించి మాట్లాడుతూ.. "దీనిని చాలామంది ఏఐ అనుకున్నారు. కానీ బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ కూడా పాటించాను.."అంటూ తెలిపింది. మొత్తానికైతే ఇన్ని రోజులు తన గరరే గురించి వస్తున్న వార్తలకు క్లారిటీ ఇచ్చింది

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com